


# ఎన్నికల నోటిఫికేషన్‌కు సిద్ధంగా ఉన్నాం

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 8 :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9 న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 09, అక్టోబర్ 2025 16 పేజీలు





# నోటిఫికేషన్ జారీకి.. రంగం సిద్ధం

2 లో..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో39 జెడ్పిటిసి స్థానాలకు ,392 ఎంపీటీ స్థానాలకు నేడు నోటిఫికేషన్

అక్టోబర్ 23న తొలి విడత పోలింగ్

తొలగని ఉత్కంఠ

అభ్యర్థుల్లో అంతా అయోమయమే

బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ రేపటికి వాయిదా

నేటి నోటిఫికేషన్ జారీపై స్టే కోరిన పిటిషనర్లు

పరిగణలోకి తీసుకొని కోర్టు

షెడ్యూల్ను గెజిట్లో ప్రకటించారా అని ప్రశ్నించిన హైకోర్టు

స్పష్టతనివ్వని ఏజీ

## ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ఎన్నికల అధికారులు

అధికారుల్లో సైతం టెన్షన్ ..టెన్షన్

**భువనగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త/ నడిగూడెం,(సూర్యాపేట)** గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది. జిల్లాలో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల నోటిఫికేషన్ నేడు విడుదల కానుంది . అందుకు సంబంధించిన ఏర్పాట్లను సైతం ఎన్నికల అధికారులు పూర్తి చేస్తున్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో తొలి విడత 39 మండలాల్లో జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నేడు ఉదయం 10:30 గంటలకు నోటిఫికేషన్






2 లో..

# బిల్లులేవీ!

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు తప్పని నిధుల గ్రహణం

జిల్లా వ్యాప్తంగా పేరుకుపోతున్న కోట్లాది రూపాయల బకాయిలు

బిల్లుల చెల్లింపుల్లో ఎడతెగని జాప్యం

ఆందోళనలకు సిద్ధమవుతున్న ఏజెన్సీ నిర్వాహకులు

నిలిచిపోయిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4.7 కోట్ల రూపాయల బకాయిలు

పథకాన్ని ఆపేశారు..

చేసిన కష్టానికి డబ్బులు ఇచ్చేదేప్పుడో

**భువనగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వర్తిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడం వల్ల కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయి ఏజెన్సీల కార్యకలాపాలు స్తంభించిపోయాయి. పిల్లలకు అన్నం పెట్టే వారు ఇప్పుడు ఆకలితో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లాలోనే 4.7 కోట్ల బకాయిలు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి మధ్యాహ్నం భోజనం వంటలను వడ్డించే ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లించాల్సిన బిల్లులు నిలిచిపోయాయి. వాస్తవంగా



2వ పేజీలో..

# రైతులకి ఇబ్బంది కలగకుండా చివరిగింజ వరకు ధాన్యం సేకరించాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. ఖరీఫ్ ( వానాకాలం) 202526 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలుపై బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో ఐకెపి, పిఏసిఎస్, ఎఫ్ పి ఓ, మెప్మా శాఖలకు చెందిన కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 158,పి ఏ సి ఎస్ ద్వారా 122,ఎఫ్ పి ఓ ద్వారా 15,మెప్మా ద్వారా 13 మొత్తం 308 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించాలని ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే

## నేడు నోటిఫికేషన్ జారీకి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత పది మండలాల పరిధిలోగల పది జడ్పిటి స్థానాలకు 84 ఎంపి స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు అదే నల్గొండ జిల్లా పరిధిలో 18 జెడ్పిటిసి స్థానాలకు ,196 ఎంపిటిసి స్థానాలకు సూర్యాపేట జిల్లాలో 11 జెడ్పిటిసి స్థానాలకు, 112 ఎంపీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు సమాయాత్తంఅవుతున్నారు. ఇది ఇలా బీసీ రిజర్వేషన్ల అంశంపై తేల్చేందుకు హైకోర్టు విచారణ రేపటికి వాయిదా వేయడంతో అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఉత్కంఠకు గురవుతున్నారు. మరోవైపు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వర్గాలు తెలిపాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 10 జెడ్పిటిసి స్థానాలు, 84 ఎంపీటిసి స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే, బీసీ రిజర్వేషన్లపై నడుస్తున్న కోర్టు విచారణ ఎన్నికల ప్రక్రియపై కీలక ప్రభావం చూపనుంది. బీసీ రిజర్వేషన్ల కేటాయింపు విధానంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. నోటిఫికేషన్ విడుదలపై స్టే కోరిన పిటిషనర్ల అభ్యర్థనలను హైకోర్టు ఈరోజు పరిగణనలోకి తీసుకుని విచారణను రేపటికి వాయిదా వేసింది. నోటిఫికేషన్ షెడ్యూల్ ఇప్పటికే గెజిట్‌లో ప్రకటించారా అని హైకోర్టు అడగగా, అటార్నీ జనరల్ .(ఏజీ) స్పష్టత ఇవ్వలేదని తెలుస్తుంది. దీంతో నేటి నోటిఫికేషన్ జారీపై మరోసారి అనిశ్చితి నెలకొంది. కోర్టు తీర్పు వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలా, వాయిదా వేయాలా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు. అభ్యర్థుల్లో ఆందోళన, రాజకీయ వేడి పెరుగుతుంది. ఇప్పటికే పలు పార్టీల అభ్యర్థులు, ఆశావహులు గ్రామస్థాయిలో తమ బలాన్నిఅంచనా వేసుకుంటున్నారు. అయితే నోటిఫికేషన్ తుది నిర్ణయం ఆలస్యం కావడంతో అభ్యర్థుల్లో తీవ్ర అయోమయం నెలకొంది. స్వతంత్ర అభ్యర్థులు సైతం ఎప్పుడు ప్రచారాన్ని ప్రారంభించాలి? నామినేషన్లు ఎప్పుడు స్వీకరిస్తారు?" అనే ప్రశ్నలతో జిల్లా ఎన్నికల కార్యాలయాలను చుట్టుముడుతున్నారు. ఎన్నికల శాఖలో ఉద్రిక్త వాతావరణం జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు రాత్రి పొద్దుపోయే వరకు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఎన్నికల రోల్ ఫైనలైజేషన్, రిజర్వేషన్ లిస్టులు, పోలింగ్ సిబ్బంది నియామకాలు వంటి అంశాలపై వేగంగా చర్యలు కొనసాగుతున్నాయి. అయితే కోర్టు తీర్పు ఏ విధంగా వస్తుందనే అనుమానంతో టెన్షన్‌లో ఉన్నామని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల వ్యవహారం వేడెక్కింది. కొందరు నేతలు కోర్టు తీర్పును గౌరవిస్తూనే ఎన్నికలు వాయిదా వేయకూడదని, ప్రజాస్వామ్య ప్రక్రియ కొనసాగాలిని అంటుండగా, మరికొందరు తీర్పు రాకముందే నోటిఫికేషన్ విడుదల చేస్తే అది చట్టపరంగా తప్పు అవుతుందని వాదిస్తున్నారు. మొత్తం మీద నేటి హైకోర్టు తీర్పుపై రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు కీలకమవుతోంది. హైకోర్టు నిర్ణయం ఎటువైపు ఉంటుందో దానిపైనే ఎన్నికల యంత్రాంగం భవితవ్యం ఆధారపడి ఉంది.

## బిల్లులేవి..!

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో 659 పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుండగా అందులో 637 స్కూల్లో 1227 మంది ఏజెన్సీ నిర్వాహకుల ద్వారా విద్యార్థులకు వంటలను వడ్డిస్తున్నారు. ఇది ఇలా ఉంటే గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో అక్టోబర్6, 2023న శ్రీకారం చుట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ఇటీవల నిలిచిపోయింది. ఈ పథకం కింద విద్యార్థులకు పంటలు వడ్డించిన ఏజెన్సీ నిర్వాహకులకు సుమారు 37 లక్షల 85 వేల 51రూపాయలు చెల్లింపులు చేయాల్సి ఉంది . అదే మధ్యాహ్న భోజన పథకంలో వంటలు చేసిన నిర్వాహకులకు సుమారుగా మూడు కోట్ల 71 లక్షల 411 రూపాయలు ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లింపులు నిలిచిపోయాయి . గత నాలుగు నెలల నుంచి బకాయిలు బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది . ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నంత పాఠశాలతో పాటు మోడల్ ప్రతిరోజూ వేలాదిమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పొందుతున్నారు. ఈ సేవలను1235 మంది స్వయం సహాయక మహిళా గ్రూపులోని సభ్యులు నిర్వహిస్తున్నాయి. గత 5 నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అప్పుల బారిన పడ్డారు. రేషన్ షాప్ లో నుంచి కేవలం బియ్యం మాత్రమే ఏజెంట్స్ నిర్వాహకులకు అందుతున్నాయి. ఇది ఇలా ఉంటే ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తుంటే తొమ్మిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఏజెన్సీ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వంటలు వండే ఏజెన్సీ నిర్వాహకులకు గౌరవ వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం 2వేలు, కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయల చొప్పున ప్రతినెల చెల్లింపులు చేస్తుంది. ఈ డబ్బులు సైతం నెలల తరబడి నిలిచిపోయాయి. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు వంటలు చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జూలై నెల నుంచి సెప్టెంబర్ వరకు సుమారుగా 82 లక్షల 38 వేల435 రూపాయలు, అదే 9వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు వంటలు చేసినందుకు సుమారుగా 76 లక్షల 43,186 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ నెల వరకు గుడ్ల సరఫరా కింద 68 లక్షల 92,490 రూపాయలు బిల్లుల చెల్లింపులు ఆగాయి. ఏజెన్సీ నిర్వాహకులకు గౌరవ వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వేతనాలు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఒక కోటి 14 లక్షల 8 వేల రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది .అదే కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గౌరవేతనం బకాయిల సైతం 29 లక్షల 59 వేల రూపాయలు చెల్లింపులు పెండింగ్లోనే ఉన్నాయి .ఇది కూడా జులై నెల నుంచి సెప్టెంబర్ వరకు జరగాల్సి ఉంది. మొత్తంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మధ్యాహ్నం ఏజెన్సీ నిర్వాహకులకు నాలుకోట్ల ఏడులక్షల 26వేల 162 చెల్లింపులు జరగాల్సి ఉంది.

### బిల్లుల చెల్లింపుల్లో ఎడతెగని జాప్యం..

ఏజెన్సీ బిల్లులు మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్‌లైన్‌లో అప్లోడ్ అవుతాయి. వాటి పరిశీలన తర్వాత మండల విద్యాధికారుల ఆమోదం, ఆపై జిల్లా విద్యాశాఖాధికారి సంతకం ,ఈ ప్రక్రియ పూర్తవ్వగానే బిల్లులు ఆర్థిక శాఖకు వెళ్తాయి. కానీ ఖజానా విభాగం నుంచి నిధుల విడుదలలో 3 ,4 నెలల ఆలస్యం సాధారణమైపోయింది. దీనికి కారణంగా రాష్ట్ర ఖజానాలో నిధుల కొరత, కేంద్రం నుంచి రావాల్సిన వాటా ఆలస్యమవడం, సాంకేతిక లోపాలు ముఖ్యంగా పేర్కొనబడ్డాయి.

### సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికే మంగళం..

గత ప్రభుత్వ హాయంలో ప్రారంభించిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి మంగళం పాడారు . ఈ పథకం కింద ఏజెన్సీ నిర్వాహకులు వంటలు చేసినందుకు గాను జిల్లాలో సుమారుగా 37 లక్షల 85వేల 51రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది.

### ఏజెన్సీలు ఆందోళనకు సిద్ధం..

జిల్లా ఏజెన్సీ నిర్వాహకులు అక్టోబర్ మధ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. బకాయిలు వెంటనే ఇవ్వకపోతే వంటల నిర్వహణను నిలిపివేస్తామని జిల్లా మధ్యాహ్న భోజన ఏజెన్సీల సంఘం ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. మహిళా సంఘాలపై ఆర్థిక భారం..జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న సంఘాల్లో 80 శాతం మహిళా స్వయం సహాయక గ్రూపులే. నెలల తరబడి చెల్లింపులు లేకపోవడం వలన వాటి లోన్లు పెరుగుతూ బ్యాంకు రుణాలపై వడ్డీ భారమవుతోంది. కొంతమంది నిర్వాహకులు వ్యక్తిగత ఆభరణాలు, భూములు పూచీకత్తుగా పెట్టి అప్పులు తీసుకుని పథకాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం.

### పిల్లలపై ప్రభావం...

కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత పడిపోయిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. బకాయి బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం నెలకొనడంతో వంటల నిర్వహణలో సైతం నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్న ఆరోపణ లు సైతం లేకపోలేదు. పోషకాహార లోపం వల్ల పిల్లల్లో అలసట, దృష్టి కేంద్రీకరణ లోపం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

### ప్రభుత్వం తక్షణమే స్పందించాలి...

ఆర్థిక శాఖ, విద్యాశాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణం స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే మధ్యాహ్న భోజనం పథకంలో ఏజెన్సీ నిర్వాహకులు వంటలు నిలిపివేసి వాతావరణం కనిపిస్తుంది. ప్రభుత్వం నుండి పైసా రాకుండా పథకాన్ని కొనసాగించేందుకు ఏజెన్సీలు, మహిళలు తమ సొమ్ముతో పిల్లలకు అన్నం పెడుతున్నారు. కానీ ఈ విధంగా ఎంతకాలం? పథకాన్ని ఆపేసినా, ఇచ్చే పైసా ఎప్పుడో వస్తుందో తెలియని అయోమయ పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొనడంతో నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్‌కు సిద్ధంగా ఉన్నాం

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం జారీ చేయనున్న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడతన 18 జెడ్పిటిసిలు, 196 ఎంపీటీసీల స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్ ఓ,ఏ ఆర్ ఓ, ఎంపీడీవోలకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని, జిల్లా ఎస్పీతో కలిసి నామినేషన్ కేంద్రాల ను పరిశీలించడం జరిగిందని, నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పోలీస్ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. జడ్పీ సి ఈ ఓ శ్రీనివాస్ రావు, డిపిఓ వెంకయ్య, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## రైతులకి ఇబ్బంది కలగకుండా చివరిగింజ వరకు ధాన్యం సేకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతంలో ఉండకుండా ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని ప్రతి కేంద్రంలో వేయింగ్, మిషన్, విద్యుత్, త్రాగునీరు, ప్లెక్సీపై నిర్వాహకుల పేరు ఫోన్ నెంబర్, టార్పాలిన్ పట్టాలు, పాడి క్లీనర్లు, డ్రైయర్లు, ట్యాబ్ లాంటి మోలిక వసతులు కల్పించాలని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినప్పటి నుండి మిల్లులో దిగుమతి అయ్యేవరకు నిర్వాహకులదే బాధ్యత కాబట్టి నిర్వాహకులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కడైనా ఎక్కువ టార్పాలిన్ పట్టాలు అవసరం ఉంటే ముందస్తుగా సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా అధికారులు కొనుగోలు ఽంద్రాలనుతనిఖీలు, చేసినప్పుడు ఏమైనా సమస్యలు గుర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి గతంలో జరిగిన తప్పులు దొర్లకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు గడ్డి, తాలు, దుమ్ము లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు మండలాల వారీగా షెడ్యూల్ తయారుచేసి ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి పంపిణీ చేయాలని సివిల్ సప్లై డిఎం ను ఆదేశించారు. ధాన్యం కాంటా వేసిన తర్వాత వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఐ కే పి, పి ఏ సి ఎస్ , మార్కెటింగ్, మెప్మా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యంకొనుగోలుచేసి, విజయవంతం చేయాలని, కలెక్టరేట్ లో కంట్రోల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసి రైతుల నుండి ఫిర్యాదు అందగానే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కే సీతారామరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మిల్లర్ల ధర కంటే ఎక్కువ మద్దత్తు ధర కల్పిస్తుందని గ్రేడ్ ఎ ధాన్యం రకానికి రూపాయలు 2389, కామన్ రకానికి చెందిన ధాన్యానికి రూపాయలు 2369 మద్దతు ధర ఇస్తుందని అలాగే సన్న రకం వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది కాబట్టి రైతులు నష్టపోకుండా అన్ని ఏర్పాట్లను కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఆకస్మిక వర్షాలు కురుస్తున్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏపీఎంలు, పి ఎస్ సి ఎస్ సి ఓ లు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు ఎన్ని అవసరం ఉంటే అన్ని సరఫరా చేసేలా చూసుకోవాలని, వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు అన్ని ప్రారంభించేలాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశానికి డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, డి సి ఓ పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, రవాణా అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఐకెపి, పి ఎ సి ఎస్ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**భువనగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారుల ద్వారా రెవెన్యూ వ్యవస్థను మరింత పటిష్టపరచి, ప్రజల సేవలో పారదర్శకతను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కొత్తగా నియామకం పొందిన గ్రామ పాలన అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మీపై నమ్మకంతోనే పరిపాలన అధికారులుగా తిరిగి పోస్టింగ్ ఇచ్చాం. గ్రామ స్థాయిలో మీరు నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో పనిచేస్తే రెవెన్యూ వ్యవస్థకు పునర్జీవం వస్తుందని అన్నారు. భూభారతి వంటి కొత్త చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచిస్తూ, మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు అవసరమయ్యే అన్ని ధ్రువపత్రాలను జారీ చేయాల్సిన బాధ్యత మీపైన నే ఉందని, క్షేత్రస్థాయిలో ప్రతి సేవను న్యాయంగా, బాధ్యతతో అందించాలని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిపాలన అధికారులు ప్రభుత్వ ఆస్తులను, భూములను రక్షించాలని, రెవెన్యూ రికార్డులు, లెక్కలను సక్రమంగా నిర్వహించాలని, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు ఎలా సహాయం చేయాలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుల, ఆదాయ, నివాస, జన్మస్థల ధ్రువపత్రాలు జారీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృత్తిక, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, సురేష్, అలాగే కొత్తగా నియమిత గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**అత్యాచారంతో కూడిన నేర పూరిత హత్య, పోక్సో చట్టం కేసులో నిందితులను అరెస్టు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి**

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 8 :** నల్గొండ జిల్లా కేంద్రంలో మంగళవారం మైనర్ బాల్కతో జరిగిన అత్యాచారం హత్య కేసులో ఇద్దరు నిందితులను నల్లగొండ పోలీసులు అరెస్టు చేశారు. నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో నల్లగొండ డి.ఎస్.పి.శివరామిరెడ్డి ఈ కేసుకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ మండలం గుట్ట కింద అన్నారం గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ ట్రాక్టర్ డ్రైవరు గా పనిచేస్తూ ఉండగా రసూల్ పురం గ్రామానికి బచ్చలకూరి మధు ఆటో డ్రైవరుగా పనిచేస్తూ ఉన్నారు. వారి వద్ద నుండి ఆటో, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నల్లగొండ పట్టణముకు సమీపములోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను నేరస్థుడు తి1: గడ్డం కృష్ణ, గత 3 నెలల క్రితం మైనర్ బాలిక గ్రామములో ట్రాక్టర్ డ్రైవరు గా పనిచేయుటకు వెళ్ళి ఆమెతో పరిచయము పెంచుకొని మాయమాటలు చెప్పి, ప్రేమ పేరుతో దగ్గరై, ఇన్స్టాగ్రామ్ ద్వార చాట్



చేసేవాడు. ఈ నెల 07వ తేదీన ఉదయం 8 గంటల సమయములో మైనర్ బాలిక తన గ్రామం నుండి కాలేజీకి అదే ఊరికి చెందిన రెగ్యులర్ గా వెళ్ళే ఆటో లో బయలుదేరి నల్లగొండ కు రాగా మైనర్ బాలికను డీఈఓ ఆఫీసు సమీపములో తి1 గడ్డం కృష్ణ బైక్ పై వచ్చి, తన బైక్ పై ఎక్కించుకొని వెళ్ళితే ఎవరైనా చూస్తారని తన స్నేహితుడైన తి2 బచ్చలకూరి మధు సహకారముతో అమ్మాయి ని తి2 మధు యొక్క ఆటో లో ఎక్కించి షంషు నగర్, రోడ్ నెంబర్8 లో గల తి2 కిరాయికి తీసుకున్న రూమ్ దగ్గరకు తీసుకొని వెళ్ళి తి2 ను పంపించాడు. తాను (తి1) బలహీనముగా ఉన్న మైనర్ బాలికను బలవంతముగా, శారీరకముగా కలిసినాడు. ఆ సమయములో బాలికకు తీవ్ర రక్త స్రావము అయి ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్ళి చనిపోయినది. అది చూసి వెంటనే తి1 రూమ్ కు తాళం వేసి పారిపోయి తనకు తెలిసిన వ్యక్తి కి సమాచారం ఇవ్వగా, అతను పోలీసులకు తెలిపాడు. తరువాత నిన్న సాయంత్రం నేరస్థుడు (తి1) పోలీసు స్టేషన్ లో తాను చేసిన నేరం ఒప్పుకొని లొంగిపోయి నాడన్నారు. తరువాత తి2 ను కూడ అదుపులోకి తీసుకొని పూర్తి విచారణ చేసి వారి వాహనములు, సెల్ ఫోన్ లు స్వాదీన పర్చు కున్నామన్నారు. కేసులో శవపరీక్ష ను టీమ్ ఆఫ్ డాక్టర్ లచే చేయించామని, సాకేతిక పరిజ్ఞానం, డాక్టర్ ల ఒపీనియన్ మేరకు పై ఇద్దరు నేరస్తులు తి1, తి2 లను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తము కోర్ట్ కు హాజరు పరిచామన్నారు. కేసును త్వరితగతిన పరిశోధన పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి నేరస్థుస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో వేగవంతముగా దర్యాప్తు చేసిన సిఐ2 టౌన్ ఎస్. రాఘవ రావు, సిఐ1 టౌన్ ఏ. రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ 2 టౌన్ వై. సైదులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అబినందించినారు.

## పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా

### "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 8:** పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉద్దేశించి ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత సంవత్సరం రైతులు పత్తి ని అమ్మేందుకు ఆన్ లైన్ లో తప్పు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు "కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ లో రైతులకు సమస్యలు వస్తే సరైన విధంగా సూచించాలని, ఒకవేళ వారికి కూడా అవగాహన లేనట్లైతే తక్షణమే తోటి ఉద్యోగులు, లేదా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన విధంగా స్లాట్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. "కపాస్ కిసాన్ యాప్" ప్రకారం పత్తి రైతులు అందరు స్లాట్ బుక్ చేసుకోవాలని, అయితే కౌలు రైతులు మాత్రం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. రైతులందరూ ఒకేసారి జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు



రాకుండా నిర్ణీత షెడ్యూల్ ను రూపొందించాలని, ఇందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి సేకరణకు, ఆన్లైన్ పత్తి సేకరణకు తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని విషయాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసినట్లయితే రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్, మద్దతు ధర, పత్తి నాణ్యత ప్రమాణాలు, తదితర వివరాలు తెలియజేసారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్" గురించి వివరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిని తీసుకురావాలని, జిల్లా వ్యవసాయ అధికారులు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇప్పటి రకు జిల్లాలో 71 శాతం పత్తి పంట బుకింగ్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా గత సంవత్సరం 2024 25 లో 535,766 ఎకరాలలో పత్తి జిల్లాలో పండించగా, 34,6359 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. ఇందులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1,81,456 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ద్వారా 12742 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వం పత్తికి 7521/రూపాయలు మద్దతు ధరను ప్రకటించింది. కాగా 2025 26 సంవత్సరానికి గాను జిల్లాలో 5,68,778 ఎకరాలలో పత్తి పంట సాగు కాగా 572,395 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కు రానుందని అంచన వేయడం జరిగింది. ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు 8100 / రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరం పత్తిని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది. 8 నుండి 12 శాతం తేమ మించకుండా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి. ముందుగా వ్యవసాయ శాఖ పత్తి పంటలను నమోదు చేస్తుంది. అనంతరం "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. పత్తిని అమ్మిన మొత్తాన్ని పొందేందుకు రైతులు బ్యాంకు ,ఆధార్ కార్డుల జిరాక్స్ పత్రాలను, వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది .మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, డీఏవో శ్రవణ్ కుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ అధికారులు , సిబ్బంది, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## నేరాలు-దారుణాలు

## ఏడాది వయసున్న కూతురితో సహా మహిళ అదృశ్యం

**మిర్యాలగూడ. అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ఏడాది వయసున్న కూతురితో సహా మహిళ అదృశ్యం అయిన సంఘటన బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో వెలుగులోకి వచ్చింది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లావూరి వెన్నెల(26) భర్త వినోద్ తో కలిసి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటుంది. ఈ నెల 4న భర్త పనిమీద వేరే ఊరికి వెళ్ళగానే ఏడాది వయసున్న కూతురు వివేకశ్రీ ని తీసుకుని వెన్నెల ఇంటి నుండి వెళ్లి పోయింది. బందు మిత్రులు కుటుంబ




సభ్యులని విచారించినా ఆచూకీ దొరకలేదని, భర్త వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు 901455290, 9502152452 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి పేర్కొన్నారు.

## మరణంలోని జీవితాన్నిచ్చిన చిరంజీవి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 08**

తాను మరణించిన మరొకరి కంటికి వెలుగు నిచ్చిన చిరంజీవి రిషిక్ అందరికీ ఆదర్శ ప్రాయం అతని తల్లిదండ్రులు లేని దుఃఖాన్ని ఎదుర్కోగలిగే శక్తిని భగవంతుడు వారికి ప్రసా దించాలని నార్కట్పల్లి పట్టణ ప్రజలు నాయకులు కోరుకుంటూ వారికి ఆత్మ ధైర్యాన్ని కల్పించారు. నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన



నల్లగొండ నాగరాజు స్వాతి ల కుమారుడు రుషిక్ అకాల మరణం చెందిన హృదయ విదారక సంఘటన నుండి ఆ తల్లిదండ్రుల త్వరగా కోలుకోవాలని, అదేవిధంగా రిషిక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ఓదార్చారి. గురువారం రిషిక్ సంతాప సభకు పలువురు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి కోటయ్య ,మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ ,మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ , మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే. సమద్ ,బకరం జానీ , జిల్లా చిన్న , సామ సత్తి రెడ్డి, జిల్లా మహేష్ ,కర్నాటి శ్రీనివాస్, నల్లగొండ రాంబాబు, శ్రీనివాస్, పట్టణ వర్తక సంఘం సభ్యులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త,** మండలంలోని చెరువు అన్నారం గ్రామానికి చెందిన పొన్న సత్తయ్య కుమారుడు వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి ఎడ్ల పెద్ద రాములు, బూరుగు శ్రీను, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, చెవుగోని రవి, నంద్యాల వెంకటరెడ్డి, కక్కిరేణి సైదులు గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహా మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాత వార్త అక్టోబర్ 08**

నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, పెద్దమాల దొడ్డి నరసింహా అనారోగ్యంతో మర ణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, కాంగ్రెస్ నాయకులు నంద్యాల మధుసూదన్ రెడ్డి మరియు చెరువుగట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు. పాల్గొన్నారు.



# పాఠశాలల్లో ఎకో క్లబ్ లు పర్యావరణ పరిరక్షణకు చర్యలు

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

పర్యావరణ హితానికి ప్రభుత్వ పాఠశాలల్లో ఎకో క్లబ్స్ ఏర్పాటు చేశారు. విద్యాశాఖ అధికారులు ఈవిషయంలో ప్రత్యేక చొరవచూపి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఎకోక్లబ్స్ ఏర్పాటు చేశారు.విద్యార్థులను పర్యావరణ పరిరక్షకులుగా తీర్చిదిద్దేందుకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు ఈ క్లబ్స్ దోహదపడతాయి.ఈ ఉద్దేశంతోనే జిల్లాలోని 950 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్లబ్స్ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ఎక్కువ క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ గా పేరు మార్చారు.ఒక్కొక్క తరగతి నుంచి నలుగురు, ఐదుగురు విద్యార్థులను ఎంపికచేసి పర్యావరణ పరిరక్షణకు ఈక్లబ్బులు ఎంపిక చేశారు. ఈ క్లబ్స్ లో అమ్మఆదర్శ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులను సభ్యులుగా చేర్చారు.పర్యావరణానికి సంబంధించి వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి విద్యార్థులను భాగస్వామ్యం చేసి పర్యావరణహితానికి పాటుపడుతున్నారు.ఈ క్లబ్స్ ద్వారా జీవవైవిద్యం,పర్యావరణ వనరుల పునర్వినియోగం, మొక్కలు పెంచి వనాలు సృష్టించటం, పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారం తదితర అంశాలపై కార్యక్రమాలు చేపట్టడం ఈ క్లబ్స్ ప్రధానలక్ష్యం. కార్యక్రమాలకు సంబంధించి ఫోటోలు, వీడియోస్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులు పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడంతోపాటు వాటిని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నారు.నీటిని విద్యుత్తు పొదుపుగా వాడుకోవడం పై అవగాహన కల్పిస్తారు.అంతేకాకుండా పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు ప్లాస్టిక్నిషేధం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం వ్యర్థాలను తగ్గించేలా విద్యార్థులను ఉపాధ్యాయులను తీర్చిదిద్దుతున్నారు.అమ్మ పేరుతో మొక్కలునాటే కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేస్తున్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు.చదువుతోపాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను విద్యాశాఖ అమలు చేస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేస్తున్నారు. సత్ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## గ్రామపంచాయతీలకు అందని ప్రోత్సాహకం

**పదవీకాలం ముగిసిన అందని నజరానా**

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

గ్రామాలను అభివృద్ధి పరచుకునే దిశగా ఎన్నికల బరిలోకి దిగకుండా ఏకగ్రీవం చేసుకున్న గ్రామపంచాయతీలకు పదవీకాలం ముగిసి తిరిగి ఎన్నికలు వచ్చినప్పటికీ ఏకగ్రీవ నజరానాలు మాత్రం నేటికీ అందలేదు. 2019లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవమైన పంచాయతీలకు గత ప్రభుత్వము ఒక్కొక్క గ్రామపంచాయతీకి పదిలక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించింది.అదేవిధంగా ఎమ్మెల్యే,ఎంపీల అభివృద్ధి నిధుల నుంచి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి మరో 10 లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించారు.నేటికీ ఏకగ్రీవమైన ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రావలసిన 20 లక్షల రూపాయలు నిధులు నేటికీ అందలేదు. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ కూడా ప్రకటించింది.అయినప్పటికీ ఇంతవరకు ఏకగ్రీవ పంచాయతీలకు నజరానాలు అందలేదు.సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలకు అప్పుడు ఎన్నికలు జరిగాయి.వీటిల్లో 54 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.5.40 కోట్ల రూపాయలు నజరానా కింద రావాల్సి ఉండగా నేటికీ అందజేయలేదు.ఏకగ్రీవ పంచాయతీలకు ఇకనజరానాలు వస్తాయని ఆశ కూడా లేదు. అన్ని పార్టీల నాయకులను ఒక తాటిపైకి తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఏకగ్రీవం చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వము ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని పలువురు తాజా మాజీ సర్పంచులు అంటున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రకటించిన నజరాణాల పై ఆశలు వదులుకున్నారు.

## మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు గాను మండలంలో 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.8 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పీటిసి స్థానం ఉంది.పురుష ఓటర్లు12,090 మంది,మహిళా ఓటర్లు 12,481 మంది ఇతరులు ఒకరు,మొత్తంగా మండలంలో 24,571 మంది ఓటర్లు ఉన్నారు.మండలంలోని కాగిత రామచంద్రపురం ఎంపీటీసీ స్థానం బీసీ జనరల్,కరివిరాల ఎస్సీ జనరల్,సిరిపురం జనరల్,వల్లపురం బీసీ జనరల్, బృందావనపురం బీసీ మహిళ, నడిగూడెం జనరల్ మహిళ, రామాపురం జనరల్, రత్నవరం ఎస్సీ మహిళలకు రిజర్వేషన్ చేశారు.జడ్పీటిసి స్థానం బీసీ జనరల్ కు రిజర్వేషన్ కాగా ఎంపీపీ బీసీ మహిళకు రిజర్వేషన్ చేశారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో అధికారుల నిమగ్నయ్యారు.

## ప్రశాంతంగా యూరియా పంపిణీ

**మునగాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

మునగాల మండలకేంద్రంలో యూరియా పంపిణీ ప్రశాంతంగా జరిగినట్లు ఏవో బి.రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రంలో గ్రోమోర్ సెంటర్ కు, సొసైటీకి వచ్చిన యూరియాలోడు ల పంపిణీతో రైతులకు యూరియా కొరత తీరినట్లు తెలిపారు.మండల రైతులు రబీ సీజన్ కు ముందస్తుగా యూరియా తీసుకొని కావాల్సిన రైతులకు కొరత ఏర్పడేలా చేయవద్దన్నారు.రైతులు కావలసిన మేరకు యూరియాని తీసుకోవాలని సూచించారు.మండలానికి రబీకి కావాల్సిన యూరియాను సరఫరాచేసే విధంగా ప్రతిపాదనలు పంపనన్నట్లు తెలిపారు.

## యాదగిరిశునికి మొక్కులు చెల్లించుకున్న భక్తజనం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 ,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు బుధవారం భక్తజనులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొండ కింద తలనీలాల సమర్పణ, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత పూజలు, కొండపైన శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

## సిజేఐ పై దాడిని ఖండించిన డివైఎఫ్ఐ

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ నడిగూడెం మండల కార్యదర్శి కేసగాని భద్రయ్య అన్నారు.ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు అత్యున్నతమైనటువంటి భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా పరిగణించాలన్నారు.న్యాయవాది హైకోర్టు ఆవరణలో నే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి ప్రయత్నించడం సరేంది కాదని రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయవలసినటువంటి ప్రజాప్రభుత్వాలే ఇటువంటి మనువాదులకు అండగా ఉండటం కూడా ఇటువంటి చర్యలను ప్రోత్సహించినట్టు అవుతుంది అని అన్నారు.ద్వేషాలను మనోభావాలను భావోద్వేగాలను రెచ్చగొడుతున్నటువంటి సంఘం పరివార్ భావాజలం వ్యాప్తి చెందడంతో ఈ దేశంలో ఈ విధమైన చర్యలు క్రమంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి మనువాద వారసులు పూర్తిగా ఈ చర్యకు బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధమైనటువంటి వ్యవస్థపై దాడి చేయటం అంటే భారత ప్రజాస్వామ్యం పైనే దాడి చేయడం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు.

## లోతట్టుగా మారిన సిసి రోడ్లు

**డ్రైనేజీ లేక ఇబ్బందులు**

**మునగాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మునగాల మండలంలో సిసి రోడ్లు లోతట్టుగా మారడంతో రోడ్లపైనే నీరు ఆగి కుంటలను తలపిస్తున్నాయి. దీంతో ప్రయాణికుల పరిస్థితి ఆదరణ గోచరంగా తయారైంది.గ్రామాల్లో పాదచారులు నడవలేని స్థితి ప్రధానంగా డ్రైనేజీ లేని కారణంగా నీటిపై నిలువ ఉండి మురికి కూపాలుగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.అసలే విపరీతమైన దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నీటి నిలువ దోమలు తయారై రోగాల బారినపడే స్థితికి చేరుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల పై పర్యవేక్షణ సరించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## కోదాడ




## బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయలు వెంటనే విడుదల చేయాలి

**పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు సోమపంగు గోపి**

**మునగాల ,అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయలు వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు సోమపంగు గోపి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం ఫిజుబకాయిలు రాక పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలకు అనుమతించక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.పేదఎస్సీ,ఎస్టీ విద్యార్థులు చదువులకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బృందావనపురం మాజీ సర్పంచ్ మృతి

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**



మండలంలోని బృందావన పురం గ్రామం మాజీ సర్పంచ్ మండవ అంతయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. సర్పంచిగా గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.ఎల్ 35 చైర్మన్ గా పనిచేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.పలువురు నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన మృతి తీరని లోటు అన్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,డిసిసిబి మాజీ చైర్మన్ పాండురంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,సింగిల్విండో చైర్మన్ గోసుల రాజేష్, మండల కాంగ్రెస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి కిన్నెర నాగయ్య,నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,కొరట్ల శ్రీనివాస్, హనుమయ్య,దున్న శ్రీనివాస్,బొడ్డు గోవర్ధన్,విజయ రామారావు,శ్రీను, బాణాల నాగరాజు,చైతన్య, పుట్టా రమేష్, చంద్రయ్య, రేపాల పురుషోత్తం, చిరంజీవి,శ్రీను తదితరులు అంతయ్య మృతికి సంతాపం తెలిపి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

మండలంలోని కరివిరాల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉన్న ఒక పవర్ ట్రాన్స్ఫార్మర్ ను అధిక సామర్థ్యానికి మారుస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. ఈనెల 9, 10 తేదీలలో రెండు రోజులపాటు వ్యవసాయానికి 3 ఫేజ్ విద్యుత్తు సరఫరాలో కొన్ని గంటల పాటు అంతరాయము కలుగుతుందని తెలిపారు. కాగిత రామచంద్రపురం, కరివిరాల,చెన్నకేశవపురం గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు జరిగే అంతరాయాన్ని గుర్తించి సహకరించాలని సైదయ్య కోరారు.

# విద్యార్థినిలు బాగా చదువుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 8:

విద్యార్థినీలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. బుధవారం హాలియా పట్టణంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం ను సందర్శించి పాఠశాల మొత్తము కలియతిరిగి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల కు ఏమేమి అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటి వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గారికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతికి సూచించారు. పాఠశాలకు ఒక కిచెన్ రూమ్, గ్రౌండ్ లెవెల్ చేయటం, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్స్ సరి చేయడం, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం, వాటర్ ఫెసిలిటీ కలగజేయాలని వారిని కోరారు. అనంతరం తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులు యొక్క



ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు మంచిగ చదువుకోవాలని నీకు కావలసిన వసతులన్నీ మేము త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేశారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి, అనుముల మండల తాసిల్దార్ రఘు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతి తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 8



మంత్రి పొన్నం ప్రభాకర్ ను కేబినెట్ నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు ఆదాసు విక్రమ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశించి దున్నపోతు అని చేసిన వ్యాఖ్యలు సరైంది కాదని ఇది దళిత జాతికే అవమానమని దళిత సంఘాల నాయకులు ఆదాసు విక్రమ్ మాదిగ మండిపడ్డారు. కేబినెట్ మంత్రి గా ఉండి ఎలా అంటారని ప్రశ్నించారు. సహచర మంత్రిని గౌరవించని పొన్నంను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవూర అక్టోబర్ 8 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన చేత కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చిన్నారులు పాతనబోయిన సుదీక్ష దుర్గ , పాతనబోయిన వికాస్ దుర్గ హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మొక్కను నాటించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ,అనుముల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఓక్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యాసంస్థల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డబ్బు యాదగిరి గౌడ్ , గడ్డంపల్లి వినయ్ రెడ్డి, పగడాల నాగరాజు, పిల్లి ఆంజనేయులు, కోట నాగిరెడ్డి, సల్ల హనుమంతు రెడ్డి, ఇరుమాది వెంకట్ రెడ్డి, మేకల శ్రీకాంత్, ఐతగోని సతీష్, కురాకుల శివ , పగిళ్ల లోకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మీ పిల్లవాడిని చదివిస్తేనే బంగారు భవిష్యత్తు

పెద్దవూర అక్టోబర్ 8 ప్రభాతవార్త



మీ పిల్లవాడిని చదివిస్తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ తరి రాము వారి తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం రాహుల్ నైన్త్ క్లాస్ విద్యార్థి పాఠశాలకు రాకుండా వాగు వెంబడి తిరుగుతూ స్కూలుకు రావటం లేదని గమనించారు. తల్లిదండ్రులు చిత్తు కాగితాలు అమ్ముకుంటూ పెద్దవూర వాగు ప్రక్కన చిన్న గుడిసెలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకున్నారు. వెంటనే విద్యార్థి దగ్గరికి వెళ్లి తల్లిదండ్రులకు చదవడం వల్ల ఏమి లాభాలు ఉంటాయో ఆ అంశాలను క్షుణ్ణంగా తల్లిదండ్రులకు వివరించారు. దీంతో తల్లిదండ్రులు వెంటనే స్కూలుకు పంపించడం పట్ల ఎంఈఓ తరి రాము సంతోషాన్ని వ్యక్తం చేశారు

# ఎస్బిఐ బ్యాంకులో అగ్నిప్రమాదం

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 8:




హాలియా మున్సిపాలిటీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్బీఐ) లో విద్యుదాఘాతం కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి బ్యాంకులో షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకోవడంతో బ్యాంకులో ఉన్న ప్రధాన కంప్యూటర్లు, ఏసీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో స్థానికుల సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి వెంటనే ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పివేశారు. అగ్ని ప్రమాదంలో కంప్యూటర్లు, ఏసీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమైపోయాయి. ఈ విషయం పై బ్యాంకు ప్రధాన కార్యాలయ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు బ్యాంకు మేనేజర్ మోహన్ తెలిపారు. ఇదిలా ఉండగా ఏసీ మిషన్ ద్వారానే షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం జరిగి ఉండొచ్చని అగ్నిమాపక అధికారులు అంచనా వేస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడికి ఆయుధం

పెద్దవూర అక్టోబర్ 8 ప్రభాత వార్త

సమాచార హక్కు చట్టం సామాన్యుడికి ఆయుధం లాంటిదని సామాజిక కార్యకర్త తగరం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సమాచారహక్కు చట్టం 20వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా సామాజిక కార్యకర్త తగరంశ్రీను కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ హెచ్ ఎం హెచ్ ఎల్ అధ్యక్షులు క్రాంతి కుమార్ హాజరై స.హ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటితహశీల్దార్, సూపరింటెండెంట్, ఎంపీడీవో, అధికారులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగరు ఎమ్మెల్యే జై వీర రెడ్డి జన్మదిన వేడుకలు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 8



ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, మాజీ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత వారు పార్టీ శ్రేణులతో కలసి ఆనందంతో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పగడాల నాగరాజు, మాజీ వైస్ చైర్పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్ పాల్గొన్నారు.

# సమతుల ఆహారం తీసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల కంది స్తున్న పలు రకాల సేవలను సద్వినియోగం చే సుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, శుద్ధమైన జలాలను సేవించి పరిసరాల పరిశుభ్రతతో పాటు గర్భిణీలు, బాలిం తలకు పోషకాహార లోపం లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి అన్నారు. పో షన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అందిస్తున్న అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం నూర్జహా న్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మూడు నెలల్లోనే నమోదు చేసుకొని ఐరన్, క్యాల్షియం మాత్రలు తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చూడాలన్నారు. ఈమేర కు వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నే తి శైలజ, ఆశా వర్కర్లు సలీమా, పద్మ తదితరులున్నారు.

# మృతురాలికి ఘన నివాళి.

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని కంప సాగర్ గ్రామానికి చెందిన బారాస నాయకులు ఆవుల సైదులు భార్య ఆవుల లక్ష్మి మ్మబుధ వారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల మండలపార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జానయ్య, బైరం కృష్ణ, రాం అంజయ్య , శ్రీనివాస్, కొండల్, సైదులు, యాదయ్య తదితరులున్నారు. కాంగ్రెస్ నాయకుల పరామర్శ.... గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన ఆవుల లక్ష్మి మ్మ మృతదేహాన్ని బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అవీరేండ్ల మట్టయ్య, యువజన నాయకులు కసిరెడ్డి నరేష్, పి బి రవి, చంద్రారెడ్డి తదితరులు సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా ఎమ్మెల్యే జయవీర్ జన్మదిన వేడుకలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్త లు యువ నాయకుడుగా సీనియర్ నాయకులు మాజీసి ఎల్ పీ నేత కుందూరు జానారెడ్డి మార్గ నిర్దేశంలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ, పథకాలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అ నుము ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జానయ్య, అంబటి రాము తదితరులున్నారు.




## పోషణ అభియాన్

**చండూరు రూరల్,8అక్టోబర్,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోగల కస్తాల గ్రామంలో జాతీయ పోషణమాసంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన ప్రతి బిడ్డకు మూడు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,ఆరు నెలలోపు పిల్లలపట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను మూడు నెలలోపు బాలింతల గృహ సందర్శన చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, కళ్యాణి, స్కూల్ టీచర్స్ సైదులు,రామకృష్ణ,ఏఎన్ఎంలు లక్ష్మి,స్వాతి, ఆశావర్కర్లు సుమలత, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఇండోర్ స్టేడియం

**కరిగిపోతున్న క్రీడాకారుల కలలు..**

**ఆలేరు అక్టోబర్ 8 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో పల్లె ప్రాంతాలలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రస్తుతం నిరు పయోగంగా మారి పాడుబడిపోతోంది. శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, క్రీడా విభాగం అధికారులు కలసి ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఈ స్టేడియం కొద్దికాలం మాత్రమే కార్యకలాపాలతో సందడి చేసి, ఇప్పుడు క్రీడాకారుల కోసం అక్కడకు రాకుండా వారి ఆశల తలుపులు మూసేసింది. నిర్మాణం గొప్పగా నిర్వహణలో నిర్లక్ష్యం. ప్రాంతీయ క్రీడాకారులు వర్షాలు, ఎండలకతీతంగా ప్రాక్టీస్ చేయాలనే ఉద్దేశంతో ఆధునిక సదుపాయాలతో ఈ ఇండోర్ స్టేడియం నిర్మించబడింది. వాలీబాల్, బ్యాడ్మింటన్, ఇండోర్ క్రికెట్, కబడ్డీ వంటి ఆటలకు అనువుగా ప్రణాళికలు వేసినా, ప్రారంభోత్సవం తర్వాత కొన్ని నెలలకే నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా కార్యకలాపాలు ఆగిపోయాయి. పాడుబడిపోతున్న మౌలిక వసతులుప్రస్తుతం స్టేడియం తలుపులు తాళం వేసి ఉండగా, లోపలి నేలతట్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ సౌకర్యం నిలిచిపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లు కమ్మేశాయి. ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు కూడా ఉపయోగం లేక నష్టపోతున్నాయి. మురుగు నీటితో ప్రాంగణం దుర్వాసన కొడుతుండటంతో సమీప ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. క్రీడాకారుల నిరాశలాంటి సదుపాయం అందుబాటులో ఉండి ఉపయోగించుకోలేకపోవడం బాధాకరం. సరైన నిర్వహణ ఉంటే మా ప్రాంతం నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వచ్చేవారు" అని స్థానిక యువ క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల డిమాండ్ : ప్రజలు, క్రీడాభిమానులు మాట్లాడుతూ – "ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని స్టేడియాన్ని పునరుద్ధరించి, నిత్య శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలి. ప్రైవేట్ నిర్వాహకులకు ఇవ్వడం గాని, క్రీడా సంఘాల సహకారంతో నడపడం గాని చేయాలి. లేకపోతే కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా అవుతుంది" అని కోరుతున్నారు. పరిష్కారం ఎప్పుడొస్తుందో..? క్రీడల అభివృద్ధి కోసం నిర్మించిన ఈ స్టేడియం మరోసారి క్రీడాకారులతో కిక్కిరిసే రోజులు రావాలంటే ప్రభుత్వం, క్రీడాశాఖ తక్షణమే కదిలి మరమ్మతులు, సిబ్బంది నియామకం, సౌకర్యాల పునరుద్ధరణ చేపట్టాలి. లేదంటే ఇది కూడా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మిగిలిపోతుంది.

## నేటినుండి నామినేషన్ ప్రక్రియ...

**ఆలేరు అక్టోబర్ 8 ప్రభాతవార్త**

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైతాయని ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. జడ్పిటిసి రిటర్నింగ్ అధికారిగా వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ ఇద్దరు రిటర్నింగ్ అధికారిగా ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, కరుణాకర్, నామినేషన్ ప్రక్రియ పరిశీలిస్తారని తెలిపారు

# పేదరికాన్ని జయించి డాక్టర్ కావాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్న భీమనపల్లి కావ్య

దాతల సహాయంకోసం ఎదురుచూపులు...

ఎంబిబిఎస్‌లో 393వ ర్యాంకు సాధించిన కావ్య...

డాక్టర్ కావాలనే కల నెరవేర్చుకోవడానికి అడ్డుగా ఆర్థిక సమస్యలు..

అక్టోబర్‌లోపు కాళోజి హెల్త్ యూనివర్సిటీలో చేరాల్సిన పరిస్థితి...

సరస్వతి కటాక్షం ఉన్నా... ధనలక్ష్మి కటాక్షంలేని విద్యార్థిని...

దాతలు ముందుకు వస్తేనే వైద్యురాలిగా మారే అవకాశం...


సరస్వతి పుత్రికకు ఆపన్నహస్తం అందించండి...

గ్రామస్తులు,బంధుమిత్రుల విజ్ఞప్తి..






**గట్టుప్పల్,8అక్టోబర్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా మునుగోడు నియోజక వర్గం గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందని భీమనపల్లి యాదయ్య మూడవ కుమార్తె భీమనపల్లి కావ్య చిన్ననాటినుంచి పేదరికాన్ని ఎదుర్కొంటూ చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ డాక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకుంది. కష్టాలను ఎదుర్కొంటూ గురుకుల పాఠ శాలలో చదివి ఇటీవల నిర్వహించిన వైద్య ప్రవేశ పరీక్షలో 393 ర్యాంకు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కానీ ఆర్థిక పరిస్థితులు మాత్రం ఈ విద్యార్థినికి పెద్ద అడ్డంకిగా మారాయి. ఈ నెల 13లోపు వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో చేరవలసి ఉంది. అయితే కుటుంబ పరిస్థితులు దారుణంగా ఉండటంతో ఫీజులు చెల్లించే స్తోమత లేకపోవడంతో ఆమె కల నెరవేరుతుందా అన్న ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొన్నది. చదువుపట్ల ఆసక్తి, కృషి, నిబద్ధతతో వైద్యురాలిగా మారి సమాజానికి సేవ చేయాలని తపన పడుతున్న ఈ సరస్వతి పుత్రికకు ఆర్థిక అడ్డంకులు తొలగించేందుకు దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు,బంధువులు కోరుతున్నారు. సరస్వతి కటాక్షం ఉన్నా ధనలక్ష్మి కటాక్షం లేని ఈ పేదింటి బిడ్డకు ఆపన్నహస్తం అందించి, చదువును కొనసాగించేందుకు దారులు వేయమని మనవి అని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జడ్పీహెచ్ఎస్‌లో పోషణమాసం కార్యక్రమం

**గట్టుప్పల్, 8అక్టోబర్, ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో పోషణ మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమశాఖ అధికారి లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలని, ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాలతో పాటు నిమ్మ, జామ, బత్తాయి వంటి పండ్లను ఆహారంలో చేర్చు కోవాలని సూచించారు. పోషకాహారం లోపిస్తే రక్తహీనత, ఎనిమియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని హెచ్చరించారు. సీజనల్ ఫలాలు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, సహజంగా లభిస్తాయని వివరించారు. బాల్యవివాహాలపై ఐసీడీఎస్ అధికారి రాము అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు సమాజాన్ని ఎంతగా దెబ్బతీస్తాయో, చిన్నారుల భవిష్యత్తుపై దాని ప్రభావం ఎంత తీవ్రమో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీష, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాములు, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు డి.సునీత, డి.సరస్వతి, అంగన్వాడీ టీచర్లు బి.వనజ, పి.సంతోష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అసమానతల అంతమే కేవీపీఎస్ అంతిమ లక్ష్యం..

**నల్గొండలో ఘనంగా కేవీపీఎస్ 28వ ఆవిర్భావ వేడుకలు..**

**కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 8:** దేశంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న కుల-ఆర్థిక అసమానతలను నిర్మూలించడం కేవీపీఎస్ యొక్క అంతిమ లక్ష్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. నల్లొండలోని సుభాష్ విగ్రహం వద్ద జరిగిన కేవీపీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో, సంస్థ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ"ప్రపంచంలో ఎక్కడా లేని ప్రత్యేక అసమానతలు ఈ దేశంలో కుల వ్యవస్థ రూపంలో కొనసాగుతున్నాయన్నారు. వీటివల్ల దేశం వెనుక బడిపోగా, మనిషిని సాటి మనిషిగా చూడని నీచత్వం ఇంకా కొనసాగుతోంది," అన్నారు. స్వాతంత్రం పొందిన 78 సంవత్సరాల తరువాత కూడా దేవాలయాలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలు!!అన్ని స్థాయిల్లోనూ వివక్ష కొనసాగుతుండటం దేశ ఐక్యతకు ప్రమాదమని ఆయన అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం ఆకాశాన్ని తాకుతున్నా, మనిషి మనిషిని తక్కువగా చూడడం మనువాద ప్రభావమే" అని పేర్కొన్నారు. రాజ్యాంగం అందరినీ సమానులుగా భావిస్తుందని, కానీ మనువాదం మాత్రం అసమానతలను కొనసాగిస్తోందని ఆయన అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో కూడా దళితులపై వివక్ష కొనసాగుతుండటమే దీనికి నిదర్శనమని అన్నారు. 28 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో కేవీపీఎస్ చేసిన సాధనలను ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ, ఒంటెపాక కృష్ణ, సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, మల్లయ్య, తక్కెళ్ళపల్లి శ్యామ్, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

## మెట్ల మార్గాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఈవో రవి నాయక్.

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 08 ప్రభాతవార్త** యాదగిరిగుట్ట కొండపైన మెట్ల మార్గాన్ని బుధవారం సాయంత్రం కార్యనిర్వాహణాధికారి గుగులోతు రవి ఆకస్మిక సందర్శన చేశారు. కొండపైన మెట్ల మార్గము లైటింగ్ ఏర్పాట్లు, పారిశుభ్రత నిర్వహణ, జలప్రసాదము ప్రసాద విక్రయవిభాగము మొదలైన విభాగములు దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు, ఇంచార్జి డిప్యూటీ డిప్యూటీ ఈఓ, ఏఈవో లతో కలిసి పరిశీలించారు. ప్రసాదముల టికెటింగ్ కు ఏర్పాటు చేయబడిన కియోస్క్ మిషన్ గత రెండు, మూడు రోజుల నుండి పని చేయక పోవుట వలన వెంటనే టెక్నీషియన్స్ పిలిపించి సాంకేతిక సమస్యలు తొలగించి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చారు. పనితీరును నిశితముగా పరిశీలించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్ల మార్గములో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌ కర్యము కలుగకుండా త్వరిత గతిన పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలనీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులకు త్రాగునీటి కొరకు ఏర్పాటు చేయబడిన జలప్రసాదములను పరిశీలించి నాణ్యత ప్రమాణములతో కూడిన స్వచ్ఛమైన త్రాగునీటిని భక్తులకు నిరంతరము సరఫరా చేయాలని, ముఖ్యముగా భక్తులు సేదతీరే ప్రదేశములో అధిక ప్రాధాన్యతగా జల ప్రసాదములను ఏర్పాటు చేయాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.



# కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయి

**బిఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్**





**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త,** మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో నూకలు చెల్లాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ విమర్శించారు. మంగళవారం రాత్రి మండలం లోని నారగూడెంలో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ప్రసన్న రాజ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరు కెసిఆర్ పరిపాలనను కోరుకుంటున్నారని, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను ఇలా అందరిని కాంగ్రెస్ పార్టీ మోసంగించిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ పరిపాలనను కోరుకుంటున్నారని, ఇక తెలంగాణలో రానున్నది కేసీఆర్ రాజ్యమే అన్నారు. ఈ సందర్భంగా నారెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన డెంకెల సైదులు, ఆకుల సైదులు, యూత్ అధ్యక్షుడు ఆకుల నరేష్ ఆధ్వర్యంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సాదరంగా కండువలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో సాధీర్, అజిత్, నారమల్ల శివ, డెంకెల ప్రవీణ్, ఆకుల నరేష్ , చిన్న, ఆకుల నరేష్, పెద్ద కురుమేల లక్ష్మీ నరసింహ, దుపెల్లి చంటి, దుపెల్లి చరణ్, పెండ్యాల గణేష్, ఎస్ కే సాజిద్, డెంకెల తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండల్, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కట్పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కట్టంగూర్ మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు యాదవ్, నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్, కలిమేర మాజీ ఉప సర్పంచ్ నాగోజు వెంకటాచారి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, శశిపాల్ రెడ్డి, తండు సోమయ్య గౌడ్ పిన్నపురెడ్డి జాన్ రెడ్డి , ఏరుగోపాలు, గద్దపాటి యాదగిరి, అబ్బగోని రామకృష్ణ, అబ్బోగోని లింగస్వామి, రాచకొండ లింగయ్య, అంతటి రాములు గౌడ్, రూపని వెంకటయ్య, కుంచం నరసింహ, రూపని యాదమ్మ, రాచకొండ లక్ష్మమ్మ, గద్దపాటి జానకి, గుండగోని రామలింగమ్మ, ధనరాజ్, శివబాలు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించి... ఆర్థిక సాయం అందించి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన నకిరేకంటి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ బుధవారం పార్టీ శ్రేణులతో కలసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5,500 నగదును మృతుడి కుమారుడు నకిరేకంటి సైదులుకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోనేటి రాములు, గ్రామశాఖ నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, లోడే విష్ణుమూర్తి, మామిడి గణేష్, మెట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గేలుపే ద్యేయంగా కృషి చేయాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 08**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని మెజారిటీ ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటున్నది అని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ అన్నారు.మంగళ వారం స్థానిక రేణుక ఎల్లమ్మ గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన100 రోజులలో 6 గ్యారంటీ లను అమలు చేస్తామని చెప్పింది, 600 రోజులు కావస్తున్నా ఇంకా హామీలను నెరవేర్చటంలో విఫలమైందని అన్నారు.మహిళలకు నెలకు 2500,విద్యార్థినిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, పెన్షన్ల పెంపు ఇలా అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను నిలువున మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందినది, ముఖ్యంగా రైతులు, వృద్ధులు,విద్యార్థులు, మహిళలు ఈ ప్రభుత్వం వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భారతీయ జనతా పార్టీ గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రూపని సత్యనారాయణ,ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు,మండల ప్రధాన కార్యదర్శులు బిళ్ళకంటి శ్రీకాంత్, ఎడమ పురుషోత్తం రెడ్డి, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్, మండల కోశాధికారి తోటకూరి శివ కుమార్,మండల కార్యదర్శి బిళ్ళకంటి గణేష్,దళిత మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మేడి గణేష్,నాయకులు వడ్డెగోని రామలింగం,నడింపల్లి పార్థసారథి, యువ నాయకులు రావుల తిరుమలేష్,బొల్లెద్దు రామలింగం కొత్త మహేష్,పాలకూరి రమేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎంసీ, క్యూసెక్కుల మధ్య తేడా తెలుసా?

**చిట్యాల రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

కుండపోత వర్షాలతో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. అన్ని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. ఈ క్రమంలో ప్రాజెక్టుల నుంచి నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తూ ఉన్నారు. వర్షాలు భారీగా కురిసే సమయంలో నదులకు, ప్రాజెక్టులకు వరద పోటెత్తినప్పుడల్లా టీఎంసీ, క్యూసెక్కు అనే పదాలు తరచుగా వాడుతుంటారు. నీటి నిల్వ గురించి మాట్లాడినప్పుడు టీఎంసీలలో, నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి మాట్లాడితే క్యూసెక్కులలో చెప్పాలి. కానీ చాలా మందికి ఈ రెండింటి అర్థం, వాటి మధ్య తేడా చాలా మందికి తెలియదు. మరి అవేంటో ఏంటో తెలుసుకుందాం..

**టీఎంసీ అంటే ఏమిటి?**

జలాశయాల్లో నిల్వ ఉన్న నీటి పరిమాణాన్ని సూచించే ప్రమాణం టీఎంసీ (థౌజండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్). అంటే వెయ్యి మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు దానినే ఒక టీఎంసీ అంటారు. ఒక టీఎంసీలో సుమారు 2,831 కోట్ల లీటర్ల నీరు ఉంటుంది.

**క్యూసెక్కు అంటే ఏమిటి?**

ప్రాజెక్టులు, కాలువల్లో నీటి ప్రవాహ వేగాన్ని సూచించే ప్రమాణం క్యూసెక్కు (క్యూబిక్ ఫీట్ పర్ సెకండ్). దీని అర్థం సెకనుకు ఒక క్యూబిక్ అడుగు నీరు ప్రవహించడం. ఒక క్యూసెక్కు నీరు ఒక్క నిమిషం ప్రవహిస్తే సుమారు 1,699 లీటర్లు వెళ్తాయి.

**టీఎంసీ – క్యూసెక్కుల సంబంధం:**

ఒక జలాశయంలోకి 24 గంటలపాటు 11,574 క్యూసెక్కుల నీరు వస్తే, అది ఒక టీఎంసీ నీటికి సమానం అవుతుంది. అందువల్ల నిల్వ నీటిని టీఎంసీల్లో, నీటి ప్రవాహాన్ని క్యూసెక్కుల్లో కొలుస్తారు.

## తల్లిదండ్రులు పిల్లలకు విలువలు నేర్పించాలి

**మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్**

**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** తల్లిదండ్రులు తమ పిల్లలకు విలువలు నేర్పించాలని మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ అన్నారు. బుధవారం కట్టంగూర్ లోని సాందీపని స్కూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కుటుంబ శ్రేయస్సు, బంధాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మద్యం మత్తులో తల్లిదండ్రులు, బిడ్డలు, కుటుంబాల మధ్య ఉన్న సంబంధాలు మరిచిపోవడంతో పాటు విచక్షణ కోల్పోయి దాడులు చేసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోయి, ఆస్తి తగాదాలు ప్రాణాలు తీసుకునే వరకు వెళ్తున్నాయన్నారు. పిల్లలు చెడు సహవాసాలు, వ్యసనాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకునే స్వభావం తల్లిదండ్రుల్లో ఎవరికి ఉన్నా దానిని వీలైనంత త్వరగా తగ్గించుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో తరుచూ మాట్లాడడంతో పాటు ప్రేమానురాగాలు, కుటుంబ విలువలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకన్న, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్, సభ్యులు ఆకవరపు బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, రేణుక, పద్మ, శ్రీలేఖ, పావని, మంగ, అక్షాంక్ష, శ్రీలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**కట్టంగూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త,**



ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన బత్తిని సత్తయ్య మాతృమూర్తి కుటుంబాన్ని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నర్సింహ గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పొడిచేటి సైదులు గౌడ్, పోగుల అంజయ్యగౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, అయితగోని సైదులుగౌడ్, మద్దెల శివ గౌడ్, ఎర్ర రవి, మాతంగి సైదులు, అంతటి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 08** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన దొడ్డి నరసింహ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జునెడ్డి ఆన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలిపారు. నివాళులర్పించిన వారిలో చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్లబాలకృష్ణ,గాదె లింగయ్య,మాల్ల లింగస్వామి, చీర రమేష్,దయ్యాల స్వామి, దయ్యాల శంకర్, మోటె ప్రవీణ్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**అక్టోబర్ 8 ప్రభాతవార్త తిప్పర్తి** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు బుధవారం ఆమె , తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17!! మించకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకు రావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాల గూడలో ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యానికి 2389 / రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17!! మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొను గోలు చేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలియ జేశారు. కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఏవో సన్నీ రాజ్. పిఏసిఎస్ సిబ్బంది బిక్షమయ్య. అవినాష్ రెడ్డి ఉన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం

**22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్యారంటీల జాడే లేదు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులు**

**పంపిణీ రైతు రుణమాఫీ డిసెంబర్ 9 లోపే చేస్తామని చెప్పారు**

**పిఏపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**పెద్ద అడిశర్లపల్లి,08 అక్టోబర్ ప్రభాతవార్త:** ఎన్నికల ముందు 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందరు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పిఏపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్యారంటీల జాడే లేదు అని ఆయన అన్నారు.అందుకే ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచుతున్నాం అని ఆయన తెలిపారు.రైతు రుణమాఫీ డిసెంబర్ 9 లోపే చేస్తామని చెప్పింర్రు అని ఆయన అన్నారు .హామీలే కాదు ఇంటింటికి గ్యారెంటీ కార్డు కూడా స్వయంగా వాళ్లే పంచింర్రు అని తెలిపారు.గ్యారెంటీ కార్డులను దగ్గర పెట్టుకొని రాకుంటే మాకు గుర్తు చేయమని ఆనాడే చెప్పింర్రు ఆయన అన్నారు.గ్యారెంటీ కార్డులు ఇచ్చి 22 నెలలు పూర్తయిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.వాళ్ళు ఇచ్చిన గ్యారెంటీ కార్డుల ప్రకారమే ఎవరెవరికి ఎంత బాకీ ఉన్నారో తెలిసేలా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు రూపంలో అందిస్తున్నాం అని ఆయన తెలిపారు.రూ. 50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని 20 వేల కోట్లు చేశామని చెప్పారు అని,అందులో కూడా రూ. 17000 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింర్రు అని ఆయన తెలిపారు.రైతుబంధు కాదు రైతు భరోసా అని చెప్పిన ప్రకారం ఒక్కో ఎకరానికి రూ. 19 వేల బాకీ ఉంది అని అన్నారు.మహిళలకు 2500 రూపాయలు మొదటి నెల నుంచే ప్రారంభిస్తామని చెప్పి.. ఒక్కో మహిళకు 55 వేల రూపాయలు బాకీ ఉంది అని తెలిపారు.మొత్తం ఆసరా పెన్షన్ లు ప్రతి ఒక్కరికి 44 వేల రూపాయలు బాకీ ఉంది అని ఆయన తెలిపారు.ఒక ఇంట్లో ఇద్దరికి ఇస్తామని చెప్పిన వాళ్లకు కలిపితే రూ. 88 వేలు బాకీ ఉన్నట్టే అని ఆయన అన్నారు.వికలాంగులకు కూడా ఒక్కొక్కరికి 44 వేల రూపాయలు బాకీ ఉంది అని ఆయన అన్నారు.ఆటో కార్మికులకు ఏడాదికి 12 వేలు అని చెప్పిన ప్రకారం 22,000 బాకీ ఉంది అని ఆయన తెలిపారు.2,00,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటికి 5000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు అని ఆయన ఆరోపించారు.గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కూడా ఏడాదికి 12,000 అని చెప్పారు వాళ్లకు కూడా 24000 బాకీ ఉంది అని ఆయన అన్నారు.ఇచ్చిన ఒక్క గ్రూపు1 లో కూడా మొత్తం పైరవీలు చేసి కోట్ల రూపాయలు తీసుకొని ఉద్యోగాలను ఆంధ్రోళ్లకు కట్టబెట్టింర్రు అని ఆయన తెలిపారు.ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి వాళ్ళను కూడా మోసం చేసింర్రు అని ఆయన తెలిపారు.విద్యార్థులకు 5 లక్షల భద్రత కార్డులు ఇస్తామని చెప్పి వాళ్ళను మోసం చేసింర్రు అని ఆయన తెలిపారు.ఈ హామీలన్నీ కూడా రేవంత్ మాత్రమే కాదు.. సోనియమ్మ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కార్గే లు చెప్పినవే,ప్రభుత్వ ఉద్యోగులనే కాదు ఔట్సోర్సింగ్ ఉద్యోగలను కూడా దారుణంగా మోసం చేసిండు అని ఆయన అన్నారు.ఎవరైనా ప్రభుత్వాన్ని నిలదీస్తే అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారు అని ఆయన తెలిపారు.యూరియాలో ఉన్న నిలబడి మహిళా రైతు చనిపోతే పరామర్శించిన పాపాన పోలేదు అని ఆయన తెలిపారు.రైతుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి ఇంత నిరక్ష్యమ్లా అని డిమాండ్ చేశారు.ఇన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తారో చూద్దాం..ఎన్నికలని ఇండ్ల ముందుకు వస్తే ఈ కార్డులు చూపించి నిలదీయండి అని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహ,మద సుధాకర్ గౌడ్, రాయనబోయిన శ్రీను, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి, కురకుల శేఖర్,ధర్మపురి కొట్టి,నారాయణదాసు వెంకటేష్,నరేష్, సైదులు, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

### అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 7 :** నల్లగొండ పట్టణంలో మంగళవారం కళాశాలకు బయలుదేరిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మైనర్ బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులు గడ్డం కృష్ణ , మధు లను సత్వరం విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ డిమాండ్ చేశారు. బాధితురాలి తల్లిదండ్రులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇంటర్, డిగ్రీ కళాశాలలో కౌన్సిలింగ్ సెషన్స్ ఏర్పాటు చేసి బాలికలు ప్రేమ పేరుతో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని షీ టీమ్స్, మహిళా సేఫ్టీ నంబర్లను ఉపయోగించుకోవాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న మహిళల, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక నేరాల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, హింస నిరోధక చట్టాలకు విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు.

### ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలి**

**డి.ఎస్.ఓ వెంకటేష్**



**నల్గొండ రూరల్ అక్టోబర్ 08, ప్రభాతవార్త:** నల్గొండ మండలం ఆర్జాలబావి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఎస్ఓ వెంకటేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు మోలిక వసతులు ఇతర సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీఓ పత్యా నాయక్, ఎంఏఓ శ్రీనివాస్, మానిటరింగ్ ఆఫీసర్ రాము, సిఈఓ అనంతరెడ్డి, ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 10న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాఠశాలల వెయిట్ లిఫ్టింగ్ సెలెక్షన్స్

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 8:** నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం 202526 ఆకాడమిక్ లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి 14, 17 సం,,ల లోపు బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్ ఈ నెల 10న ఎస్జీఎఫ్ యునిసెఫ్ జిమ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ డీ. విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా (నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి)లోని వ్యాయమ ఉపాధ్యాయులు మీమీ పాఠశాలలో ఎవరైనా వెయిట్ లిఫ్టింగ్ పైన ఆసక్తి ఉన్న క్రీడా కారులుంటే, వారిని సంసిద్ధం చేసుకోని ఈ నెల 10న 9 గంటలకి నల్లగొండ కు రావాల్సిందిగా తెలిపారు. విద్యార్థి బోనఫైడ్ పైన పీ ఈ ఎన్ నెంబరు, ఆధార్ నెంబరు తప్పకుండా ఉండే విధంగా చూడగలరన్నారు. అండర్ 14కి : 01.01.2012 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులని, అండర్17కి : 01.01.2009 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఈ క్రీడలో పాల్గొన బోయే ప్రతి విద్యార్థి తప్పకుండా పాఠశాల బోన ఫైడ్, ఆధార్ కార్డ్ ని తీసుకురావాలన్నారు. ఇతర విషయాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9703269840ను సంప్రదించాలన్నారు.

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు తప్పని నిధుల గ్రహణం

**జిల్లా వ్యాప్తంగా పేరుకుపోతున్న కోట్లాది రూపాయల బకాయిలు**
**బిల్లుల చెల్లింపుల్లో ఎడతెగని జాప్యం**
**ఆందోళనలకు సిద్ధమవుతున్న ఏజెన్సీ నిర్వాహకులు**
**.చేసిన కష్టానికి డబ్బులు ఇచ్చేదేప్పుడో**

*భువనగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వర్తిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడం వల్ల కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయి ఏజెన్సీల కార్యకలాపాలు స్తంభించిపోయాయి.పిల్లలకు అన్నం పెట్టే వారు ఇప్పుడు ఆకలితో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లాలోనే 4.7 కోట్ల బకాయిలు..

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి మధ్యాహ్నం భోజనం వంటలను వడ్డించే ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లించాల్సిన బిల్లులు నిలిచిపోయాయి . వాస్తవంగా జిల్లాలో 659 పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుండగా అందులో 637 స్కూల్లో 1227 మంది ఏజెన్సీ నిర్వాహకుల ద్వారా విద్యార్థులకు వంటలను వడ్డిస్తున్నారు. ఇది ఇలా ఉంటే గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో అక్టోబర్6, 2023న శ్రీకారం చుట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ఇటీవల నిలిచిపోయింది. ఈ పథకం కింద విద్యార్థులకు పంటలు వడ్డించిన ఏజెన్సీ నిర్వాహకులకు సుమారు 37 లక్షల 85 వేల 51రూపాయలు చెల్లింపులు చేయాల్సి ఉంది . అదే మధ్యాహ్న భోజన పథకంలో వంటలు చేసిన నిర్వాహకులకు సుమారుగా మూడు కోట్ల 71 లక్షల 411 రూపాయలు ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లింపులు నిలిచిపోయాయి . గత నాలుగు నెలల నుంచి బకాయిలు బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది . ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నంత పాఠశాలతో పాటు మోడల్ ప్రతిరోజూ వేలాదిమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పొందుతున్నారు. ఈ సేవలను1235 మంది స్వయం సహాయక మహిళా గ్రూపులోని సభ్యులు నిర్వహిస్తున్నాయి.గత 5 నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అప్పుల బారిన పడ్డారు. రేషన్ షాప్ లో నుంచి కేవలం బియ్యం మాత్రమే ఏజెంట్స్ నిర్వాహకులకు అందుతున్నాయి. ఇది ఇలా ఉంటే ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తుంటే తొమ్మిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఏజెన్సీ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వంటలు వండే ఏజెన్సీ నిర్వాహకులకు గౌరవ వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం 2వేలు,కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయల చొప్పున ప్రతినెల చెల్లింపులు చేస్తుంది. ఈ డబ్బులు సైతం నెలల తరబడి నిలిచిపోయాయి. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు వంటలు చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జూలై నెల నుంచి సెప్టెంబర్ వరకు సుమారుగా 82 లక్షల 38 వేల435 రూపాయలు, అదే 9వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు వంటలు చేసినందుకు సుమారుగా 76 లక్షల 43,186 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ నెల వరకు గుడ్ల సరఫరా కింద 68 లక్షల 92,490 రూపాయలు బిల్లుల చెల్లింపులు ఆగాయి. ఏజెన్సీ నిర్వాహకులకు గౌరవ వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వేతనాలు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఒక కోటి 14 లక్షల 8 వేల రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది .అదే కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గౌరవేతనం బకాయిల సైతం 29 లక్షల 59 వేల రూపాయలు చెల్లింపులు పెండింగ్లోనే ఉన్నాయి .ఇది కూడా జులై నెల నుంచి సెప్టెంబర్ వరకు జరగాల్సి ఉంది. మొత్తంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మధ్యాహ్నం ఏజెన్సీ నిర్వాహకులకు నాలుకోట్ల ఏడులక్షల 26వేల 162 చెల్లింపులు జరగాల్సి ఉంది.

### బిల్లుల చెల్లింపుల్లో ఎడతెగని జాప్యం.

.ఏజెన్సీ బిల్లులు మొదట పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్‌లైన్‌లో అప్లోడ్ అవుతాయి. వాటి పరిశీలన తర్వాత మండల విద్యాధికారుల ఆమోదం, ఆపై జిల్లా విద్యాశాఖాధికారి సంతకం ,ఈ ప్రక్రియ పూర్తవ్వగానే బిల్లులు ఆర్థిక శాఖకు వెళ్తాయి.కానీ ఖజానా విభాగం నుంచి నిధుల విడుదలలో 3 ,4 నెలల ఆలస్యం సాధారణమైపోయింది. దీనికి కారణంగా రాష్ట్ర ఖజానాలో నిధుల కొరత, కేంద్రం నుంచి రావాల్సిన వాటా ఆలస్యమవడం, సాంకేతిక లోపాలు ముఖ్యంగా పేర్కొనబడ్డాయి.

### సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికే మంగళం.

.గత ప్రభుత్వ హాయంలో ప్రారంభించిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి మంగళం పాడారు . ఈ పథకం కింద ఏజెన్సీ నిర్వాహకులు వంటలు చేసినందుకు గాను జిల్లాలో సుమారుగా 37 లక్షల 85వేల 51రూపాయలు చెల్లింపులు జరగాల్సి ఉంది. ఏజెన్సీలు ఆందోళనకు సిద్ధం..జిల్లా ఏజెన్సీ నిర్వాహకులు అక్టోబర్ మధ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. బకాయిలు వెంటనే ఇవ్వకపోతే వంటల నిర్వహణను నిలిపివేస్తామని జిల్లా మధ్యాహ్న భోజన ఏజెన్సీల సంఘం ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.మహిళా సంఘాలపై ఆర్థిక భారం..జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న సంఘాల్లో 80 శాతం మహిళా స్వయం సహాయక గ్రూపులే. నెలల తరబడి చెల్లింపులు లేకపోవడం వలన వాటి లోన్లు పెరుగుతూ బ్యాంకు రుణాలపై వడ్డీ భారమవుతోంది.కొంతమంది నిర్వాహకులు వ్యక్తిగత ఆభరణాలు, భూములు పూచీకత్తుగా పెట్టి అప్పులు తీసుకుని పథకాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం.పిల్లలపై ప్రభావం...కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత పడిపోయిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. బకాయి బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం నెలకొనడంతో వంటల నిర్వహణలో సైతం నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్న ఆరోపణ లు సైతం లేకపోలేదు.పోషకాహార లోపం వల్ల పిల్లల్లో అలసట, దృష్టి కేంద్రీకరణ లోపం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

### ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

..ఆర్థిక శాఖ, విద్యాశాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణం స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే మధ్యాహ్న భోజనం పథకంలో ఏజెన్సీ నిర్వాహకులు వంటలు నిలిపివేసి వాతావరణం కనిపిస్తుంది.ప్రభుత్వం నుండి పైసా రాకుండా పథకాన్ని కొనసాగించేందుకు ఏజెన్సీలు, మహిళలు తమ సొమ్ముతో పిల్లలకు అన్నం పెడుతున్నారు. కానీ ఈ విధంగా ఎంతకాలం?పథకాన్ని ఆపేసినా, ఇచ్చే పైసా ఎప్పుడో వస్తుందో తెలియని అయోమయ పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొనడంతో నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## స్వస్త నారి సశక్త్ పరివార్ ముగింపు కార్యక్రమం

*బీబీనగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



స్వస్త నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా మహిళల పిల్లలు ఆరోగ్యం పోషకాహారాన్ని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన దేశభక్తి ఆరోగ్య పథకం అని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంత సింగ్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో బుధవారం స్వస్త నారి,సశక్త్ పరివార్ అభియాన్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్పత్రిలో గత 15 రోజుల్లో ప్రభావంతమైన కార్యక్రమాలను నిర్వహించినట్లు అదనపు నోడల్ అధికారి డాక్టర్ కుల్దీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, రీసర్చ్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీత సంపత్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ విశాఖ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## తార యూట్యూబ్ పోస్టర్ ఆవిష్కరనీలాంటి అమ్మాయి సాంగ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే:కుంభం

*భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :*



ప్రజలకు అర్థమయ్యే రీతిలో కొత్త కొత్త పాటలను రూపొందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తారయూట్యూబ్, తార ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా రూపొందించిన నీలాంటి అమ్మాయి యూట్యూబ్ సాంగ్ పోస్టర్ ను హైదరాబాద్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కళాకారుడు తమ నైపుణ్యాలను పెంపోదించుకోవాలని సూచించారు. తెలుగుతనం ఉట్టిపడే రీతిలో కొత్త కొత్త పాటలను సృష్టించి మంచి గుర్తింపు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అలకనంద, ప్రోడక్షన్ మేనేజర్!!సింగర్ ప్రభాకర్, సాంగ్ కాన్సెప్ట్, కొరియో గ్రాఫీ కపిల్ మాస్టర్, పిఒపి ఆర్యన్, సాయికిశోర్, అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి




## మానసిక ఆరోగ్యం పై అవగాహన కీలకం

**ఎయిమ్స్ డైరెక్టర్**

*బీబీనగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంత సింగ్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో బుధవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులు, సంఘర్షణ పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సవాళ్లు తరచుగా విస్మరించబడతాయి అలాంటి సమయంలో స్థితిస్థాపకతకు అవగాహన అవసరమని అన్నారు. విద్యార్థులు డైనమిక్ ఫ్లాష్ మాబ్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ అకాడెమిక్స్ డీన్ డాక్టర్ నితిన్ అశోక్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి వైద్య బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం దిండు శశాంక్ గౌడ్

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్08, ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ ఆదేశిస్తే స్థానిక ఎన్నికలలో పోటీకి సిద్ధమని దిండు శశాంక్ గౌడ్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని జూలూరు గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు దిండు శశాంక్ గౌడ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా రైతులు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరువుల కోసం ఏ రోజు కూడా రోడ్డు ఎక్కి ధర్నా చేసిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, అంతేకాకుండా జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి 6 నెలల్లో పూర్తి చేస్తానని ప్రజలకు మభ్యపెట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని వచ్చే స్థానిక ఎన్నికలలో మండలంలో పూర్తిస్థాయిగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కి బహుమతి ఇస్తామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.

## బీఎస్ పి నియోజకవర్గ అధ్యక్షుడిగా జహంగీర్

*భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

బహుజన సమాజ్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా బండారు జహంగీర్ ను నియమించడంతో బిఎస్ పి జిల్లా అధ్యక్షులు గంధమల్ల లింగస్వామి బుధవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, కార్యకర్తలకు అండగా ఉండి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ బాసాని మహేందర్, పట్టణ అధ్యక్షులు బర్రె నగేష్, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడం అభినందనీయం

**మాజీ కౌన్సిలర్ చల్ల నాగలక్ష్మి శ్రీ వెంకన్న యాదవ్**

*మిర్యాలగూడ. అక్టోబర్ 8 ప్రభాతవార్త*

చల్ల గంగమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలను ఆదుకోవడం అభినందనీయమనిమాజీ కౌన్సిలర్ చల్ల నాగలక్ష్మి శ్రీవెంకన్న యాదవ్ అన్నారు. విదేశాలలో ఉంటూ, స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దే శ్యం తో విదేశాల్లో ఉన్న పవన్, చక్రిలు అందజేసిన లక్ష రూపాయల నగదుని బుధవారం గొల్లగూడెం కాలనీకి చెందిన విద్యార్థినిల చదువు, పేద యువతుల పెండ్లి వేడుకలతో పాటు అనారోగ్యం బారిన పడినవారికి మాజీ కౌన్సిలర్ దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు దారం మల్లేష్ యాదవ్, బొడ్డు



నంద కిషోర్ యాదవ్, బొడ్డు రమేష్ , సైదులు చిమటవెంకటరామయ్య, పచ్చిపాల నరసింహ,చల్లా వెంకన్న, నరసింహ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చైతన్యవంతులు కావాలి

**.ఎస్సై లు నాగరాజు, నీలిమ.**

*.నూతనకల్.. అక్టోబర్ 08 ప్రభాత వార్త.*



.బాలికలు చైతన్యవంతులు కావాలని,కలిగిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ రకంగానైనా వేధింపులు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయగలిగే ధైర్యాన్ని కూడగట్టుకుని తమదైన జీవితంలో ముందుకు సాగాలని స్థానిక ఎస్సై నాగరాజు, షీ టీమ్స్ ఎస్సై నీలిమ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలబాలికలకు సూర్యాపేట జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలికల చైతన్యం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బాలికలు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటున అందిస్తున్నారని, ప్రభుత్వాలు చక్కని వసతితో కూడిన నాణ్యమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నదని కావున ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని,ఆ బాధ్యత మనందరి పైన ఉన్నదని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని అలాగే క్రీడల వైపు మొగ్గు చూపాలని ప్రతి అంశంలో ముందుండాలని తెలిపారు. అనంతరం బాలికల అభ్యున్నతి, పురోగతి మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, షీ టీం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ తో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త**

:సోలార్ విద్యుత్ తో పర్యావరణాన్ని పరిరక్షి ంచు కోవచ్చునని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కుడా కూడ రోడ్డులో గల రిషిక సోలార్ ఎనర్జీ సిస్టం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. సోలార్ సిస్టంతో అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యంగా కరెంటు బిల్లు 95 శాతం వరకు తగ్గించుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ 78 వేల వరకు ఇస్తుందని అదేవిధంగా 90!! బ్యాంకు లోన్స్ సౌకర్యం కలదన్నారు.మిగులు విద్యుత్ అమ్మకం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రిషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ ఎండి వడ్లకొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సోలార్ పై పెట్టె పెట్టుబడి మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. 25 సంవత్సరాల పాటు వారంటీ ఉంటుందని ఇంటి ఆస్తి విలువ కూడా పెరిగే



అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సూర్యాపేట జిల్లా డీలర్ రత్నావత్ రాంబాబు,ఇషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ జోష్ణ రావు, మూర్తి డీలర్లు ప్రశాంత్, నరేష్, శివ, రమేష్, అఖిల్, నాయకులు రత్నావత్ నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ



# ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ని కలసిన కాంగ్రెస్ నాయకులు



*మాడుగులపల్లి, అక్టోబర్ 08ప్రభాత వార్త*

సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాడుగులపల్లి మండలంలోని పూసలపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కంకణాల శ్రీధర్ రెడ్డి, రఘునాథ రెడ్డి,జానయ్య ,లు మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీని,అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుంది

**.జిల్లా ఎస్పి నరసింహ.**

*సూర్యాపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుందని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంభందిత పోలీసులు ప్రజలకు అవగన కార్యక్రమాలు,నిం ్వహించ ారు.సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు.

# రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

టిజిటిఏ, టిజిఆర్ ఎస్ఏ

భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త:తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్,తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బాణాల రామిరెడ్డి, నాయకత్వంలో టి జిటిఏ జిల్లా అధ్యక్షులు పి .రవికుమార్, టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించడంతో కలెక్టర్ హనుమంతరావుతో పాటు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, డిపిఆర్ఓ జయమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రాధ,తెలంగాణ తహసిల్దార్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ, జిల్లా టీఆర్ఎస్ ఏ సెక్రటరీ పల్లవి, ఆర్డీవో ఎస్ కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్డిసి జగన్నాథ రావు, తహసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి,లాల్ బహుదూర్ శాస్త్రి,హరికృష్ణ,వీరబాయి, జ్యోతి,నాగ దివ్య, అనిత ,గణేష్ ,ఆంజనేయులు, దశరథ ,బ్రహ్మయ్య, జల కుమారి,రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్ రావు, మల్లికార్జున రావు, హరికృష్ణ, లోకేందర్ రెడ్డి, రామారావు , పూర్ణచందర్ ,ఎస్పి రమేష్ , నరసింహ,డిప్యూటీ తహసిల్దార్ లు కళ్యాణ్, సురేష్,విజయలక్ష్మి శ్రీ,సిరాజ్, ప్రణయ్,జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

**టిజిటిఏ, టిజిఆర్ ఎస్ఏ**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త:*





తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్,తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బాణాల రామిరెడ్డి, నాయకత్వంలో టి జిటిఏ జిల్లా అధ్యక్షులు పి .రవికుమార్, టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించడంతో కలెక్టర్ హనుమంతరావుతో పాటు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, డిపిఆర్ఓ జయమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు రాధ,తెలంగాణ తహసిల్దార్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ, జిల్లా టీఆర్ఎస్ ఏ సెక్రటరీ పల్లవి, ఆర్డీవో ఎస్ కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్డిసి జగన్నాథ రావు, తహసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి,లాల్ బహుదూర్ శాస్త్రి,హరికృష్ణ,వీరబాయి, జ్యోతి,నాగ దివ్య, అనిత ,గణేష్ ,ఆంజనేయులు, దశరథ ,బ్రహ్మయ్య, జల కుమారి,రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్ రావు, మల్లికార్జున రావు, హరికృష్ణ, లోకేందర్ రెడ్డి, రామారావు , పూర్ణచందర్ ,ఎస్పి రమేష్ , నరసింహ,డిప్యూటీ తహసిల్దార్ లు కళ్యాణ్, సురేష్,విజయలక్ష్మి శ్రీ,సిరాజ్, ప్రణయ్,జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది


# ఘనంగా కారుకమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

*బీబీనగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త*



:మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల కారుకమ్మ తల్లి వనదేవత ఆలయంలో మాదిరెడ్డి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గణపతి పూజలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒడి బియ్యం పోసి, బోనాలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బిజెపి నాయకులు కడెం పాండురంగం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఉత్సాహనిర్వాకులు మాదిరెడ్డి శివరామిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి 16వ వార్షికోత్సవాలకు విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారిని కొలిచినవారికి కొంగు బంగారంగా మారి కోరికలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధి అని అన్నారు. అమ్మవారి ఆలయం సమీపంలో వెలిసిన పుష్కరిణిలోని నీళ్లకు చాలా పవిత్రత ఉన్నదని తెలిపారు. పూర్వం నుండి ఈ పుష్కరిణిలో ఎ కాలంలోనైనా, మండు ఎండలో సైతం నీళ్ల ఉంటాయని తెలిపారు. పుష్కరిణిలోని నీళ్లను పంట చేనులపై వచ్చిన చీడపురుగులపై చల్లితే అవి మాయమైపోతాయని తెలిపారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పునీతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ వే అత్యధిక స్థానాలు

**హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**

**గరిడేపల్లి ,అక్టోబర్ 8,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేక విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు,హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాదిస్తుందని,కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో అమలుచేయలేని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక రైతులను, నిరుద్యోగులను,మహిళలను,ఆటో కార్మికులను వృద్ధులను, వికలాంగులను అందరిని నమ్మించి మోసం చేసిందనీ విమర్శించారు.దీంతో రేవంత్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను బాకీ హామీలుగా కార్డు ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్‌పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ బాకీకార్డుతో ప్రజల వద్దకు వెళ్లి ఆ బాకీ హామీలను కార్డు ద్వారా ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డా.కెఎల్ఎన్ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు, నాయకులు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బయ్యారపు సురేందర్ కు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్

**హుజూర్‌నగర్ టౌన్,అక్టోబర్8,ప్రభాతవార్త:**




ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసిఎఫ్) అందించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు 2025 కు కీసర మండలంలోని గోధుమ కుంట యూకే బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న హుజూర్‌నగర్ వాసి బయ్యారపు సురేందర్‌వర్మకు అందించారు. అవార్డు పొందిన సందర్భంగా ఆయన పని చేస్తున్న యూకే బీ ఈ డీ కళాశాల కళాశాల యాజమాన్యం డైరెక్టర్ ఉదయ్‌కుమార్ కరస్పాండెంట్ డాక్టర్ విద్య స్రవంతిలు ఆయనకు ప్రత్యేకఅభినందనలు తెలిపారు.అలాగే ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కాగా అవార్డు పొందిన డాక్టర్ బయ్యారపు సురేందర్ వర్మ 2007 నుండి బీఈడీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తూ 2015 లో ప్రిన్సిపల్ గా పదోన్నతి పొంది విద్యా విధానంలో తన వంతు పాత్ర పోషిస్తూ వందలాదిమంది భావిభారత టీచర్లను టీచర్లను సమాజానికి అందించి సేవచేశారు.డాక్టర్ బయ్యారపు సురేంద్రవర్మ ఉస్మానియా యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ పొంది నేషనల్, ఇంటర్నేషనల్, సెమినార్స్ లో పాల్గొని గణిత బోధన పద్ధతుల పుస్తకాలను రచించి బోధన వృత్తి ద్వారా చేస్తున్న కృషికి మెచ్చి గుర్తించి ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఈ అవార్డును ఆయన కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొ రేషన్ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, గదరాజు చందు, డాక్టర్ ఎన్ పి. వీరస్వామి,శనిగరపు బాలకృష్ణ,అభిజిత్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లాలూ ప్రసాద్,బోరెల్లి సురేష్‌కూరెళ్ళ మహేష్‌బాబు,సైదులు తదితరులు సురేందర్‌వర్మ ను అభినందించారు.

## హామీలు నెరవేర్చని కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**- ఇంటింటికి కాంగ్రెస్ హామీలబాకీ కార్డు**

**- ప్రశ్నిద్దాం బాకీ వసూల్ చేద్దాం**

**- నియోజకవర్గ బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి**

**నేరేడుచర్ల, అక్టోబర్ 8 ,ప్రభాతవార్త:**



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల బాకీ కార్డులను ఆయన ఇంటింటికి తిరిగి పంచిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ చేస్తున్న మాయను ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటి వరకు ఒక్కో వ్యక్తికి ఎంత బాకీ ఉన్నదో తెలియచేస్తూ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి బాకీ కార్డు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ వద్దకు వచ్చినప్పుడు మాకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు, మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు యల్లబోయిన లింగయ్య యాదవ్, చిత్తలూరి సైదులు, ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, చిల్లేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి నాగయ్య, బి ఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ రాంబాబు,శేఖర్,లింగయ్య, సోమయ్య, ఆరె సైదులు, బాలు నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లకు చేరిన బాలాజీ నాయక్ సెగ

**బాలాజీ నాయక్ సోదరి ఇంటి వద్ద బాధితుల ఆందోళన**

**నేరేడుచర్ల ,అక్టోబర్ 8, ప్రభాతవార్త:**





అధిక వడ్డీలకు ఆశ చూపి గిరిజనుల వద్ద కోట్లాది రూపాయలు కొల్లగొట్టి తప్పించుకొని తిరుగుతున్న నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలం పలుగు తండాకు చెందిన బాలాజీ నాయక్ సెగ నేరేడుచర్లకు తగిలింది, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కేవలం గిరిజనులనే లక్ష్యంగా చేసుకొని 10 నుండి 16 రూపాయల వరకు వడ్డీ ఆశ చూపి సుమారు 1000 కోట్లకు పైగా వసూలు చేసుకుని కొన్ని నెలలుగా తప్పించుకుని బాలాజీ నాయక్ తిరుగుతున్న విషయం విధితమే, బాలాజీ నాయక్ సోదరి నేరేడుచర్లలో నివాసముంటున్న విషయం తెలుసుకున్న పలుగు తండా చెందిన గిరిజనులు ఆమె గృహం వద్ద బుధవారం ఆందోళనకు దిగారు.ఈ సమయంలో బాలాజీ నాయక్ సోదరి భర్త గృహంలో లేరు. తమకు మాయ మాటలు చెప్పి తమ తండా కు చెందిన బాలాజీ నాయకే తమ వద్ద నుండి సుమారు 400 కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్టు బాధితులు వాపోయారు, విషయం తెలిసిన నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ బాధితులను పోలీస్‌స్టేషన్ కు పిలిపించుకొని బాలాజీ నాయక్ పై చట్టపరంగా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతాధికారులను కలిసి జరిగిన నష్టాన్ని వివరించి చట్టపరంగా బాలాజీ నాయక్ ఉన్న ఆస్తులను రుజువులతో చూపించి సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా చర్యలు తీసుకొని ఉజ్వల భవిష్యత్తును కోల్పోవద్దని సూచించారు. బాధితులకు అవసరమైన మేరకు తగు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు వెళ్లిపోయారు.




## టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

**హుజూర్‌నగర్ రూరల్ ,అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చి టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా పని చేస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు.బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు,బరువు కోల్పోవడం,తేమడలో రక్తజీరలు,రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు.ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎక్సరే శిబిరంలో 147 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పిహెచ్ఎన్ఓ నూర్జహాన్‌బేగం,టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్ ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత,అలివేలుమంగ,ప్రశాంతి,గ్రామ కార్యదర్శి సోహెల్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

**నేరేడుచర్ల, అక్టోబర్ 10,ప్రభాతవార్త:**



బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్ వైజాగ్ ఎన్ .రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం పోషణ మాసంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనిరామాపురం అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో బాలింతలకు పలు సూచనలు ఇచ్చారు. పోషక విలువలు కలిగిన ఆహారం గురించి ముర్రుపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. బాలింతల గృహ సందర్శన చేసి బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటేనే పాలు మంచిగా వస్తాయని,మురుపాల ప్రాముఖ్యత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాల ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆర్ ప్రీతి, ఏ అన్నమ్మ ,ఆశ కార్యకర్త విజయ రాణి గర్భవతులు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీ నగర్ కాలనీలో 8వ అంగన్వాడీ కేంద్రము లో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యం లో పోషణ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు,పోషకాహారం లో భాగంగా చిరు ధాన్యాలు తీసుకోవడం పై అవగాహన కల్పించారు.బాలింతలు తప్ప నిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ శ్రీలిఖిత సూపర్వైజర్ సోమమ్మ అంగన్వాడి టీచర్ షహజాది బేగం ఏఎన్ఎం లలిత ఆయమ్మ పద్మ ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలిం తలు పిల్లలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రాజాపేట లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సమావేశం

**రాజాపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

రాజాపేటమండల కేంద్రంలోని గీతా మందిరం లో ఆలేరు ఎస్టీఓ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ఉద్యోగుల సంఘ ప్రథమ కార్యవర్గ సమావేశం చింతకింది మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు ఎం.నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ నూతనంగా మార్చ్ 2024 నుండి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ ఉద్యోగ సోదరులందరికీ ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ సంవత్సరమున్నర దాటినా ఇంతవరకు ప్రభుత్వం టోకెన్ నెంబర్ ఇచ్చిన తర్వాత కూడా మంజూరు చేయక, వారు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను, కొంత



మంది మృతి చెందిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ పై ఇప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు, రెండవ పిఆర్సి ని వెంటనే తెప్పించుకొని మంజూరు చేయాలని. మెడికల్ బిల్, జిపిఎఫ్ ఫైనల్, లోన్స్ జిఐఎస్, ఇతర పెండింగ్ బిల్లులు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త పరిగెల రాములు ప్రసంగిస్తూ సమస్యల పట్ల మండల జిల్లా రాష్ట్ర నాయకత్వం తో పాటు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అపుడే ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సహకారం లభిస్తుందని హెచ్చరించారు. వంచ ఉపేందర్ రెడ్డి, బల్ల దామోదర్, మంద సోమరాజు, బూరుగు మహేందర్ రెడ్డి, పటేల్ సుధాకర్‌రెడ్డి లు ప్రసంగిస్తూ సంఘపటిష్టతకు అనేక సూచనలను తెలియజేసి సంఘ సభ్యత్వాన్ని సత్వరమే పెంచి ప్రభుత్వ గుర్తింపు వెంటనే పొందాలని కోరారు.

## కోతులు పోవాలని కొత్త ఆలోచన

**ఎలుగుబంటి వేశంతో కోతులు పరార్**

**తిప్పలు పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది**

**రాజపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



ఎక్కడ చూసినా విపరీతమైన కోతుల బెడద రైతులను, ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. రైతులకు పంటనాశనం చేయడం, ప్రజలకు ఇండ్లలోకి చొరబడి దొరికినదల్లా ఎత్తుకెళ్తూ ఇబ్బందులు పడ్డ స్థానికులు కొత్త ఆలోచన చేశారు. యాదాద్రి భువనగిరిజిల్లా రాజపేట మండలం మల్లగూడెం గ్రామ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వన్డేటప్పుడు, విద్యార్థులకు పెట్టేటప్పుడు కోతులగుంపు విద్యార్థులను భయాందోళనకు గురి చేసేది. ఏది దొరికితే అది ఎత్తుకొని వెళ్లడంతో విసుగెత్తిన గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి కి చెప్పడంతో కొత్త ఆలోచన చేశారు. ఆన్లైన్లో ఎలుగుబంటి పోలిన మాస్క్ 1500 రూపాయలకు కొనుగోలు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి డ్రెస్ వేయించి కోతులు వచ్చిన సమయంలో వాటిని వెంబడిస్తూ పరిగెత్తించాడు. నెల రోజుల్లో రెండు మూడు సార్లు గ్రామంలో వచ్చిన కోతులను ఎలుగుబంటి డ్రెస్ వేషధారణతో భయపెట్టడం చేశారు. దీంతో గ్రామంలోకి కోతులు రావాలంటేనే జంకుతున్నాయి. సంవత్సర కాలంగా కోతులతో ఇబ్బంది పడ్డామని, ఎలుగుబంటి వేషధారణతో కోతులు భయపడి పాఠశాల పరిసర ప్రాంతాలకు గ్రామంలోకి రావడం లేదని గ్రామస్తులు తెలిపారు.

## కంప్యూటర్ క్రోడింగ్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



కంప్యూటర్ కోడింగ్ మీద విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని డీఈవో కందుల సత్యనారాయణ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో ఏక్ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ అంశంపై గణితఉపాధ్యాయులకు జిల్లాస్థాయిలో శిక్షణశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కంప్యూటర్ కోడింగ్ పై అవగాహన పెంపొందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9 తరగతుల వరకు చదువుకుంటున్న విద్యార్థుల కోసం ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమముఅని తెలిపారు. కంప్యూటర్ కోడింగ్ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి వారి నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఉదాహరణగా చూపుతూ క్రమ పద్ధతిలో ఆ సమస్యలను సాధించుటకు ఉద్దేశించిన పుస్తకాల్లో విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేట్లుగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. విద్యార్థి దశ నుండి కోడింగ్ పట్ల పిల్లలకు ఆసక్తి కనపరిచేలా చేస్తే భవిష్యత్తులో ఆ జ్ఞానంతో వారు ఉన్నత స్థితికి చేరుకోవడానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలించారు. విద్యార్థులకు సరియైన మోతాదులో భోజనం అందించడం లేదని గుర్తించి వంటవండే వారిని మందలించారు. ఇకమీదట ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రిన్సిపల్ను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి, జిల్లాలోని గణితఉపాధ్యాయులు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఇళ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలి

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో పాతగుట్ట రోడ్ విస్తరణ లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న భాధితులని బీజేపీ బృందం కలిసారు. అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని గతంలో చెల్లించినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రచ్చ శ్రీనివాస్, బంధారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న సెక్యూరిటీ సిబ్బంది మమత

**యాదగిరిగుట్ట అక్టోబర్ 08 ప్రభాతవార్త**



శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తురాలు పోగొట్టుకున్న మనీపర్సును సెక్యూరిటీ సిబ్బంది తిరిగి అందజేసిన సంఘటన బుధవారం నెలకొంది. హైదరాబాద్ కి చెందిన స్రవంతి అనే భక్తురాలు కొండపైన రూ.150 టికెట్ కౌంటర్ దగ్గర మనీపర్స్ ని పోగొట్టుకున్నారు. అ మనీపర్సు సెక్యూరిటీ సిబ్బంది నాగేశ్వర్‌రావు, మమత కి దొరకడంతో వెంటనే మైక్ లో అనౌన్స్ చేయించి ఆ భక్తురాలి వివరాలు తీసుకొని మమత ఆధ్వర్యంలో అప్పచెప్పారు. అందులో 1700 రూపాయలు నగదు, వెండిచైన్ వాచ్ ఉన్నాయని సెక్యూరిటీ అధికారులు ఎస్పిఫ్ సిబ్బంది తెలిపారు. భక్తురాలికి అందించిన మమతని అభినందించారు.

## సీసీ రోడ్డు బిల్లులు ఇప్పించాలని వినతి

**రాజాపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం వేసిన సీసీ రోడ్డు బిల్లులు ఇంతవరకు రాలేదని ఎమ్మెల్యే చొరవ చూపి నిధులు మంజూరు చేయించాలని కాంట్రాక్టర్ కే. మమత కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తమలాంటి సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్లు అప్పుల పాలై అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

## దేవస్థానంలో జరుగుతున్న అన్యాయాలు అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఏర్పాటు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట దేవస్థానంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు ఎస్టి ఎస్సి ఉద్యోగులు ఏకమైనట్లు వారు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సంఘం ఏర్పాటు చేసుకునేందుకు చర్చించుకున్నట్లు చెప్పారు. ఐక్యంగా ఉండి దేవస్థానంలో జరిగే అన్యాయాన్ని అరికట్టేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్యానెల్ స్పీకర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు తెలియజేసేందుకు నిర్ణయించుకున్నట్లు వారు చెప్పారు.




## చిన్నపిల్లలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి

**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి**

**మోటకొండూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మోటకొండూర్ చిన్న పిల్లలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం మండలం లోని అమ్మనబోలు గ్రామంలోని 1 ,2 ,3 అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా చిన్నపిల్లలకు హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించారు. సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పోషణ్ మహా ద్వారా గ్రామీణస్థాయిలో, పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్యం పై అవగాహన పెంచడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి ,సిద్ధమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## శివరత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు

**తుర్కపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య తల్లి అంబటి శివరత్నమ్మ మరణించడంతో బుధవారం ఆమె దశదినకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పీఎంపీ, ఆర్ఎంపీ రాష్ట్రఅధ్యక్షుడు నేతి రాజేశ్వర్‌రావ్, గౌరవ అధ్యక్షుడు పునుగొంటి హనుమంతరావు, నల్లగొండ జిల్లాఅధ్యక్షుడు రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిషికే నర్సింగరావు, మండల అధ్యక్షుడు పెండెం రవి, మాజీ ఎంపిపి బొరెడ్డి రాంరెడ్డి, మాజీసర్పంచ్ పడాల చంద్రం, చాడ భాస్కర్‌రెడ్డి, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, పడాల శ్రీకాంత్, కుటుంబ సభ్యులు అంబటి వినోద్ కుమార్, డాక్టర్ శ్వేత, విద్యాసాగర్, డాక్టర్ కరుణాసాగర్, గ్రామీణ వైద్యులు దుగ్యాల రవికుమార్, బొడ్డు కృష్ణ, కసిర బోయిన బాలయ్య, కళ్యాణి కృష్ణ , చిలివేరు రవి ,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**రాజాపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో బుధవారం మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేశారు. పొన్నమైన యాదగిరి భార్య యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలుపుతూ సంతాప కార్యక్రమం సందర్భంగా 50 కిలోలబియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిలర్ పుట్ట వీరయ్య, మండల అధ్యక్షులు చాపూరం శ్రీశైలం, బూత్ అధ్యక్షులు, పొన్నమైన నాగరాజు, బండ ఆంజనేయులు, తరిగొప్పుల భాస్కర్, బాల్దా కనకయ్య, పొన్నమైన రాజు, పుప్పాల జగన్, ఉప్పరి దేవేందర్, గుర్రాల కరుణాకర్, పొన్నమైన ప్రభాకర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# దౌర్జన్యాలకు పాల్పడితే పి.డి యాక్ట్ నమోదు చేస్తాం

నేరాలనివారణలో ప్రజల భాగస్వామ్యంతో పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది.జిల్లా ఎస్పి కె నరసింహ.

సూర్యాపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త:




ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లుకోట్స్, పెట్రోకార్ సిబ్బంది సమర్థ వంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పి కె నరసింహ అన్నారు.బుధవారం పోలీసు స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. డిఎస్పి ప్రసన్న కుమార్,సీఐ వెంకటయ్య,ఎస్ఐలు శివతేజ, మహేందర్ నాథ్,ఏఎస్ఐలు, సిబ్బంది ఎస్పికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు.పోలీసు సిబ్బంది కవాతు, పోలీసు పరికరాలను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విధుల నిర్వహణపై సూచనలు అందించారు. పోలీసు స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు అందించే పోలీసు సేవలు, నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైపరిత్యాలు సమయంలో పోలీసు పని, కేసుల పురోగతి, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత,శాంతి భద్రతల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాం, రౌడీ షీటర్ల పై పటిష్టంగా ఉంచాం ప్రతిరోజు వారి కదలికలను తెలుసుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాం.ఇతరులపై భౌతిక దాడులకు దౌర్జన్యాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్స్ నమోదు చేసి పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపడం జరుగుతుందని.ఈ సందర్భంగా హెచ్చరించారు. విధుల పట్ల ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పని చేస్తున్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి, న్యాయం అందించడంలో పారదర్శకంగా పని చేయాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగిస్తూ, నైతిక విలువలతో కూడిన సేవను ప్రజలకు అందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లూ కోట్, పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది సామర్థంతో పనిచేస్తున్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత విధిస్తూ షీ టీం బృందాలు జిల్లా కేంద్రంలో నిత్యం నిఘాలో ఉన్నాయి ఆకతాయి పనులకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం కౌన్సిలింగ్ చేయడం చేస్తున్నాం. రోడ్డు భద్రత చర్యల అదృష్ట నూతన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.అలాగే జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తున్నాము. జిల్లా కేంద్రంలో ఎక్కువగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి నేను సైతం కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, మహేంద్ర నాథ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆర్ ఎస్ఐ అశోక్,ఏ ఎస్ఐ అంజన్ రెడ్డి,సీసీ సందీప్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

తుంగతుర్తి. అక్టోబర్ 8. ప్రభాత వా

యువత గంజాయి ,డ్రగ్స్ ,మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, తల్లిదండ్రులకు భారం కావద్దని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజులగూడం లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు కళాజాత ద్వారా గ్రామంలో అవగాహన కల్పించి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ,పాన్ మసాలా ,గుట్కా ,సారా నిషేధంపై ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము,టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ ,కళాబృందం



సభ్యులు గంటా బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ,కుందమల్ల నాగలక్ష్మి ్మ, ములకలపల్లి మల్లమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజాయ్ మెంట్ సర్వే ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ

..నూతనకల్.. అక్టోబర్ 08 ప్రభాతవార్త..



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఎంజాయ్మెంట్ సర్వే ను సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణు మాధవరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో సర్వే నిర్వహణ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వే సిబ్బందితో మాట్లాడి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సర్వే నెంబర్లోని పూర్తి విస్తీర్ణమును తప్పకుండా సర్వే నిర్వహించి రైతుల వారిగా విస్తీర్ణమును నమోదు చేయాలని జిపిఓలను ఆదేశించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను,సాదాబైనమాల రెగ్యులరైజేషన్ గురించి సిబ్బంది, జిపిఓలతో సమావేశం నిర్వహించి వెంటనే ఫైల్స్ అన్నింటిని సిద్ధం చేసి నిర్ణయిత వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఆర్ఐలు,జి పి ఓ లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్ష హాస్పిటల్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:



బుధవారం స్థానిక 45వ వార్డులో మిఠాయిపోట్లం స్వీట్స్ షాప్ సమీపంలో చింతరెడ్డి వినీల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్ష హాస్పిటల్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా నూతన హాస్పిటల్ ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు.ప్రత్యేకంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన వైద్యం అందేలా రక్ష హాస్పటల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హాస్పటల్ మేనేజ్మెంట్ చింతరెడ్డి వినీల పాపిరెడ్డి, మాట్లాడుతూ.. హాస్పిటల్లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము సిద్ధమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, విశ్వసనీయ సేవలతో రక్ష హాస్పటల్ ప్రజలలో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు. ప్రముఖ డాక్టర్స్ కోల యశ్వంత్ కుమార్ (ఎంబిబిఎస్ ఎండి ఉస్మానియా), డాక్టర్ బి రేఖ(ఎంబిబిఎస్ ఎంఎస్ ఓ బి జి ఉస్మానియా), యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, డాక్టర్ ఆనంద్ దండ్గే, డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యమ ప్రభాకర్, తోట శ్యాం ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను పరిశీలించిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి

జాజిరెడ్డిగూడెం అక్టోబర్08(ప్రభాత వార్త)



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్ర శేఖర్ పరిశీలించారు.గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సకాలంలో అన్ని రకాల వ్యాక్సిన్లు వేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పులు అయ్యే విధంగా గర్భిణులకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట అర్వపల్లి వైద్యాధికారి భూక్య నగేష్ నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, డాక్టర్ ఉదయ్ నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## యూరియా అధిక ధరకు విక్రయించిన షాపు లైసెన్స్ రద్దు

ఆత్మకూర్ ఎస్ , అక్టోబర్ 8, ప్రభాత వార్త..



.మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ ్మ గణేష్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ యజ మాని వ్యవసాయ అధి కారులకు ఎలాంటి సమాచారం లేకుండా బుధవారం య ూరియాను పంపిణీ చేశారు. అదేవిధంగా యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గ్రామస్తులు వ్యవసాయ అధికారులకు సమాచారం అందించడంతో మండల వ్యవసాయ అధికారిని దివ్య శ్రీ లక్ష్మీ ్మ గణేష్ ఫర్టిలైజర్ షాపును సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి రైతులతో మాట్లాడి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ స్టాకు, స్టాప్ సేల్ మరియు లైసెన్సులు రద్దు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఈనెల 10నరిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

తుంగతుర్తి . అక్టోబర్ 8. ప్రభాత

వార్రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి శాఖ కమిటీ ఎన్నిక ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పి సంతోష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగ సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 10న తుంగతుర్తి లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం 2025 2028 సంవత్సరాల కాలం ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సమావేశానికి మండల యూనిట్ అందరూ సభ్యులు సకాలమునకు హాజరు కాగలరని కోరారు. ఆయనతోపాటు విశ్రాంత ఉద్యోగుల మండల కార్యదర్శి పుల్లయ్య ఉన్నారు.




# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బుధవారంపోషణ పక్వాడ పై అవగాహన

*అడ్డగూడూరు, అక్టోబర్ 08 ప్రభాతవార్త:*

పట్టణ మండల కేంద్రంలోని అంగన్‌వాడీకేంద్రం2లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బుధవారంపోషణ పక్వాడ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపిడిఓ జ్యోష్ణ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు,బాలింతలు పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, గుడ్లు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. తల్లులు పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలన్నారు. ఆరు నెలల దాటిన చిన్నారులకు అదనపు ఆహార పదార్థాలు, అంగన్వాడిలో ఇచ్చే బాలమృతం తినిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భార్గవి, సూపర్వైజర్ మధురమ్మ, పి హెచ్ ఎన్




శారద, సూపర్వైజర్ సరోజన, ఏఎన్ఎం మరియ రాణి, అంగన్‌వాడీ టీచర్లు రాములమ్మ, మల్లమ్మ, సోమనాగేశ్వరి, ఆశలు,గర్భిణీలు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పై స్లాబ్ ను ఏర్పాటు చేయాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగేడపల్లి 15వ వార్డులో ప్రతిరోజు రైతులు వెళ్లే దారిలో పెద్ద డ్రైనేజీ మీద ఉన్న స్లాబు పగిలిపోయి ఆ డ్రైనేజీ నందు రైతులు, వాహనదారులు పడి ప్రమాదాలకు గురి అవుతున్నందున వెంటనే డ్రైనేజీ పై నూతన స్లాబును ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి కి ఆ వార్డు ప్రజలు, సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సిపిఎం నాయకులు పగిలిపోయిన డ్రైనేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు బండారు నరసింహ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని




లక్ష్మణ్, తూర్పునూరి మల్లేశం, చికూరు ఈదయ్య, చిలువేరు జంగయ్య, దాసరి ప్రకాష్, ముగుదాల రాములు, దాసరి ఉషయ్య, అంతటి విష్ణు, శ్రీరాములు, హుస్సేన్, బలికె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం

*చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగస్వామి మాదిగ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాదిగ మాట్లాడుతూ సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని, దళిత మంత్రి గా మిమ్మల్ని చూసి దళితులు సిగ్గుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ



ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు తూర్పింటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు బీమకండ్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర అర్జున్, ఎర్ర విగ్నేష్ , బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# డీఎస్పీ గా ఎన్నికైన మండల వ్యవసాయ శాఖ అధికారిని

*సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*

నారాయణపూర్ మండలం అగ్రికల్చర్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిణి వర్షిత ను ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్వహించిన సివిల్ ఫలితాలలో మండలం వ్యవసాయ అధికారిని వర్షిత గ్రూప్ 1 లొ అర్హత సాధించి డిఎస్పీ ఉద్యోగం సాధించడం తో హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లొ గార్లపాటి



నరసింహ, కోరమాండల్ ఆర్ ఎం ఎం. వెంకటేష్ దూదిమెట్ల నరసింహ, అజిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉబ్బు జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవా*



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, షాది ఖానా చైర్మన్ కరీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు, మోగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొరకోని లింగస్వామి, కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, వీరమల్ల సత్తయ్య గౌడ్, తూర్పునూరు రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

# విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త.*



విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న పోలోజు మల్లయ్య చారికి విశ్వకర్మ మనుమయ సంఘం నుండి సమకూర్చిన రూ.4000 ఆర్థిక సహాయంను సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విశ్వకర్మలను ఆదుకోవాలని, వృత్తిని నమ్ముకొని జీవనాధారం చేసే విశ్వకర్మలని ఆర్థిక చేయూతనిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శశిభూషణ్ చారి, గౌరవాధ్యక్షులు శానకొండ రాజు చారి, మండలోజు బిక్షమాచారి, మల్లయ్య చారి, విశ్వరూప చారి, శ్రీనివాస్ చారి, వీరాచారి, మత్స్యగిరి చారి, నరసింహ చారి, శివకుమార్ చారి, లక్ష్మణ్ చారి, సురేష్ చారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన: జిల్లా కలెక్టర్

*బొమ్మలరామారం అక్టోబర్ 8 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం పరిశీలించారు ఇందిరమ్మ ఇళ్ల పనులు దశలవారీగా పూర్తయిన వారికి బిల్లులు వచ్చే విధంగా చూడాలని నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామిడి జంగారెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు....

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

*బొమ్మలరామారం అక్టోబర్ 8 ప్రభాతవార్త*

: నేటి నుండి జడ్పిటిసి ఎంపిటీసీ నామినేషన్లు మొదలవుతాయని ఎన్నికల అధికారి తెలిపారు బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9 తారీకు నుండి 11 వ తారీకు వరకు ఉదయం 10:00 నుండి 5 గంటల 30 నిమిషాలకు వరకు నామినేషన్ మండల అభివృద్ధి కార్యాలయంలో ఎన్నికల ఆయా రిటర్నింగ్ అధికారుల ద్వారా స్వీకరించబడతాయని ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తెలిపారు...

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

*బొమ్మలరామారం అక్టోబర్ 8 ప్రభాతవార్త :*

నేటి నుండి జడ్పిటిసి ఎంపిటీసీ నామినేషన్లు మొదలవుతాయని ఎన్నికల అధికారి తెలిపారు బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9 తారీకు నుండి 11 వ తారీకు వరకు ఉదయం 10:00 నుండి 5 గంటల 30 నిమిషాలకు వరకు నామినేషన్ మండల అభివృద్ధి కార్యాలయంలో ఎన్నికల ఆయా రిటర్నింగ్ అధికారుల ద్వారా స్వీకరించబడతాయని ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తెలిపారు...

# గవాయ్ పై దాడి హేయమైన చర్య

*గూడూరు, అక్టోబర్ 08 ప్రభాతవార్త:*



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి హేయమైన చర్య ఇదీ రాజ్యాంగం పైన దాడిగా అభివర్ణించారు. దాడి ఘటనను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళిత నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి ప్రయత్నించిన ఆర్ఎస్ఎస్ గుండాల కుట్రలో భాగంగా రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులు బాలెంల పరుశురాములు, బాలెంల సురేష్, బాలెంల నరేష్ ,బాలెంల అయోధ్య బాలెంల రాజు, బాలెంల మల్లయ్య, బాలెంల మహేందర్, బాలెంల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అరుంధతి మద్దెలమ్మ దేవత దేవాలయంప్రారంభోత్సవం

*సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త.*

నారాయణపురం మండల కేంద్రంలో మద్దెలమ్మ దేవాలయ నిర్మాణం పనులను పద్మశాలి కుల సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు,ప్రజలు,తీవ్ర వర్షా బావ పరిస్థితిలో వర్షాలు కురవడానికి,పద్మశాలి కులం మద్దెలమ్మ దేవత ను ఆరాధించినట్లయితే, వర్షాలు సమృద్ధిగా పడి కరువు కాటకాలు తొలగి,వర్షాలు సమృద్ధిగా పడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలోపద్మశాలి సంఘం అధ్యక్షుడు సూరపల్లి జనార్ధన్, ,వంగరి రఘు, సూరెపెల్లి వెంకటేశం, దోర్నాల బిక్షపతి, సింగం కృష్ణ, సూరపెల్లి



వెంకటేశం, గంజి వేణు, విడం జనార్ధన్, పగిడిమర్రి విష్ణు,పద్మశాలి కుల సంఘం కమిటీ, మార్కండేశ్వర దేవస్థానం అధ్యక్షులు సూరెపెల్లి కుచేలు, చెరుపెల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, గర్దాస్ రాఘవేంద్ర,సంగిశెట్టి నరేష్, గంజి రాములు,గోశిక విష్ణు,మేకని రామకృష్ణ,బాకారం శ్రీనివాసులు,రావిరాల నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త.*



విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న పోలోజు మల్లయ్య చారికి విశ్వకర్మ మనుమయ సంఘం నుండి సమకూర్చిన రూ.4000 ఆర్థిక సహాయంను సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విశ్వకర్మలను ఆదుకోవాలని, వృత్తిని నమ్ముకొని జీవనాధారం చేసే విశ్వకర్మలని ఆర్థిక చేయూతనిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శశిభూషణ్ చారి, గౌరవాధ్యక్షులు శానకొండ రాజు చారి, మండలోజు బిక్షమాచారి, మల్లయ్య చారి, విశ్వరూప చారి, శ్రీనివాస్ చారి, వీరాచారి, మత్స్యగిరి చారి, నరసింహ చారి, శివకుమార్ చారి, లక్ష్మణ్ చారి, సురేష్ చారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జైవీర్ జన్మదిన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 8:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం భారీగా తరలి వచ్చిన కార్యకర్తల సమక్షంలో హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జై వీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెల్లవారుజామునే శ్రీశైలంలోని మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకొని అనంతరం మార్గమధ్యంలోని రంగారెడ్డిగూడెం స్టేజి వద్ద కార్యకర్తలు జై వీరుకు ఘన స్వాగతం పలికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కాన్వాయ్ తో హాలియాకు వచ్చి కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అభిమానులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండలాధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రరెడ్డి , గాలి రవికుమార్, విజయేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అంకతి సత్యం, వల్లపురెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, కుకడాల ఆంజనేయులు, సాగర్ రెడ్డి, మర్రెడ్డి భానుచందర్ రెడ్డి,



సంతోష్ కుమార్, నాగరాజు, నాగిరెడ్డి, మజార్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, బుచ్చిరెడ్డి ,కృష్ణా నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. మిల్లర్ల శుభాకాంక్షలు : జైవీర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హాలియా, నిడమనూర్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి చేత కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రైస్ మిల్లర్లు చిట్టిపోలు కరుణాసాగర్, కుకడపు రమేష్, రామంజిరెడ్డి, చిట్టిపోలు యశ్వంత్, హేమంత్, చేకూరి వంశీ, కజ్జం సంతోష్, యాదయ్య, రంజిత్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## కరాటే లో చిన్నారులు అరుదైన రికార్డు సాధించడం అభినందనీయం

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 8:*



కరాటే పోటీల్లో గిన్నిస్ రికార్డు సాధించిన చిన్నారుల ప్రతిభ అభినందనీయమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే లో ప్రతిభ కనబరిచిన పాతనబోయిన సంతోష్ కుమార్ చిన్నారులు శ్రీహస్, సుభిక్షల ప్రతిభను అభినందించి వారి కోరిక మేరకు మొక్కను నాటారు. కరాటే లో వీరి ప్రతిభ పలువురికి ఆదర్శనీయమని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి, ఆంజనేయులు, పాతనబోయిన సంతోష్ కుమార్, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 8:*

క్రీడల ఏర్పాటు ద్వారా యువకుల్లో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. బుధవారం జై వీర్ జన్మదిన పురస్కరించుకొని హాలియాలో ఏర్పాటు చేసిన జై వీర్ ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుకి పునాది అయ్యేలా కృషి చేయాలని సూచించారు. క్రీడల ద్వారా యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయి అన్నారు. గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించడానికి శ్రమించిన యువజన కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పోటీలో మొదటి బహుమతి కేజేఆర్ టీం లక్ష రూపాయలు, రెండో బహుమతి టీజేఆర్ టీం 70 వేల రూపాయలు, మూడో బహుమతి ఎస్సీఎల్ నల్గొండ



50 వేల రూపాయలు గెలుపొందారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మల్లికార్జున్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


## 2 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

**. 589.70 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం.**

**. సాగర్ ప్రాజెక్టుకు 67,808 క్యూస్సెక్కుల ఇన్ ఫ్లో**

*నాగార్జునసాగర్... ప్రభాతవార్త అక్టోబర్ 8*

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల ద్వారా నీటివిడుదల కొనసాగుతుంది.బుధవారం ఉదయం 22 గేట్ల ద్వారా కొనసాగిన నీటివిడుదల వరదప్రవాహం తగ్గుముఖం పట్టడంతో 20గేట్లను మూసివేసి 2 గేట్ల ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లు ఎన్ఎస్పీ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 67,808 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 311.1486 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,008 క్యూసెక్కుల



నీటిని,కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8022 క్యూస్సెక్కుల నీటిని ,ఎస్.ఎల్.బి.సి ద్వారా 600 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటివిడుదల లేదు,రిజర్వాయర్ నుండి మొత్తం 67,808 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జయవీర్ జన్మదిన వేడుకలు.

*త్రిపురారం.ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్త లు యువ నాయకుడుగా సీనియర్ నాయకులు మాజీసి ఎల్ పీ నేత కుందూరు జానారెడ్డి మార్గ నిర్దేశంలో నియోజకవర్గ అభివృద్ధి కొరకు చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ, పథకాలు ఆదర్శనీయమన్నారు.అంబటి రాము తదితరులున్నారు.

## వాహనాలు నడుపుతున్న మైనర్లు

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పట్టణంలో మైనర్లు వాహనాలు నడపడం కొత్తేమీ కాదు. సైకిల్ తొక్కడం వస్తే చాలు ద్విచక్ర వాహనం నుంచి నాలుగు చక్రాల వాహనం దాకా నడిపేస్తున్నారు. బాల్యం నుంచి యవ్వనం దశలోకి వెళ్లే వయసు ఉన్న మైనర్లు అతివేగంతో ఆగమాగంగా వాహనాలు నడిపేస్తున్నారు. ఇక్కడ మేల్, ఫిమేల్ అనే తేడాలు లేవు. క్లచ్ పట్టామా.... గేరు వేసామా.. అనేదే ముఖ్యం. కూరగాయల మార్కెట్, నిత్యవసర సరుకుల షాపులకు, మటన్, చికెన్, చేపలు తేవడానికి ఈ మైనర్ లే వాహనాలు నడుపుకుంటూ వెళ్తుంటారు. పరకాల పట్టణ వ్యాప్తంగా సిసి కెమెరాలు అమర్చినప్పటికీ అవి గుర్తించని వైనం ఇది అని అనుభవజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ అనే దాని మీదనే దృష్టి సారిస్తున్నారనే నింద కూడా ఉంది. కేసుల సంఖ్య పెంచుకోవడానికని అపవాదు వినబడుతోంది. బహిరంగ ధూమపానం అరికట్టడంలోనూ విఫలం అయ్యారనే అపవాదు పోలీసుల మీద లేకపోలేదు. పరకాల ప్రాంతంలో మైనర్ డ్రైవింగ్ పై పోలీసులు దృష్టి సారించినట్లుగా ఒక ఉదంతం కూడా లేదని జనం విమర్శిస్తున్నారు. సినిమాలలో కనిపించే దృశ్యాలను అనుకరించే విధంగా మైనరులు వాహనాలు నడుపుతున్నా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శిస్తున్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.... అది ఏది అని జనం ప్రశ్నిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

.మాడుగులపల్లి, అక్టోబర్ 08(ప్రభాత వార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సమృద్ధిగా పడి వరి దిగుబడి సమృద్ధిగా వచ్చిందని, దిగుబడికి సరిపడాధాన్యంకొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండ, ముందస్తుగానే, మండలంలోని గారకుంట పాలెం లో, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే, పిపిసీ(ప్యాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్ ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని రైతులందరు వినియోగించు కోవాలని, ప్రభుత్వం సన్నవడ్లకు ప్రోత్సహాకంగా అందించే 500 రూపాయల బోనస్ ను పొందాలని తెలిపారు. ఆమె వెంట జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీనివాస్, పి డి శేఖర్ రెడ్డి, డిపిఎం సోమయ్య, తహసీల్దార్ సరోజపావని, ఇంచార్జి ఎంపిడిఓ సంగీత, ఏపీఎం మధుసుధన్, సీసీ సైదులు, సంగబంధం అధ్యక్షురాలు రాపర్తి శివలీల, భవాని, లింగమ్మ, సోమయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## కొండమడుగులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం బిల్లులు వచ్చాయా.. అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ ఏ దశ లలో ఇండ్ల పనులు పూర్తి కావచ్చాయని పరిశీలించారు. లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ కే. గీత పంచాయతీ కార్యదర్శి వై. వెంకటేష్ పాల్గొన్నారు.

## జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధం

జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట, అక్టోబర్ 08, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటివిడత జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, కుతెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్ పిటి సి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాకు సంబంధించి మొదటి విడతన ఈ నెల 9 న 11 జడ్పిటిసిలు, 112 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.




నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకుఎన్నికలకు, సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని, అలాగే నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జెడ్పి సీఈవో అప్పారావు, డిపిఓ యాదగిరి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## వర్షానికి తడిసిన వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

బొడ్డుపల్లి వెంకటేశం

రామన్నపేట, అక్టోబర్ 8 ప్రభాతవా



మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం మూలంగా మండలంలోని మునిపంపుల దాన్యం కొనుగోలు కేంద్రంలో వరదకు కొట్టుకుపోయి తడిసిన వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేసి రైతుల నుండి వివరాలను సేకరించి ఈ సందర్భంగా మాట్లాడారు. దాన్యం కొనుగోలు కేంద్రాన్ని లెవలింగ్ చేసి రైతులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని , వర్షాకాలం కోతలు ప్రారంభమై వారం గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని, మునిపంపుల ధాన్యం కొనుగోలు కేంద్రం ఏటవాలుగా ఉండడంతో చిన్న వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి చెరువులో పడుతున్నదని, ప్రతిసారి రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. మార్కెట్లో పోసి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, సహాయ కార్యదర్శి గంటపాక శివకుమార్, నాయకులు జోగుల శ్రీనివాస్, తొలుపునూరి చంద్ర శేఖర్, బూడిద బిక్షం, గునుగుంట్ల సత్యనారాయణ, కుక్కడపు స్వామి, పులిపలుపుల నాగార్జున, మామిండ్ల నాగార్జున, కంభంపాటి ఉప్పలయ్య, పొన్న ఉప్పలయ్య, శిరీషాల యాదగిరి, నోముల నర్సిరెడ్డి, గంటపాక సాయికుమార్, మేకల శివప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎన్నికలు నోటిఫికేషన్ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం హనుమంతరావు

భువనగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ నోటిఫికేషన్ జారీకి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,ఎన్నికల అధికారులతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్ పిటి సి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి మొదటి విడత లో ఈ నెల 9 న 10 జడ్పిటిసిలు, 84 ఎంపీటీసీలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , పునఃచరణ శిక్షణ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియకు తాము సిద్ధంగా ఉన్నామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని, అలాగే నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలోని 178ఎంపిటిసిలు, 17 జెడ్పీటిసి స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్నిర్వహించనున్నారు. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా అక్టోబర్ నేడు(9న)నోటిఫికేషన్ విడుదల కానుండగా, అక్టోబర్ 23న ఎన్నికలనునిర్వహించనున్నారు. 10 మండలాల పరిధిలోని 10 జెడ్పీటిసి, 84ఎంపిటిసి స్థానాలకు 220 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలనునిర్వహించనున్నారు. మొదటి విడతలో ఆలేరు మండలంలో 7, రాజాపేటలో 11, యాదగిరిగుట్ట మండలంలో 9, మోటకొండూరుమండలంలో 7, అడ్డగూడూరు మండలంలో 7, మోత్కూరు మండంలో 5, బొమ్మలరామారం మండలంలో 11, తుర్కపల్లి మండలంలో 10, ఆత్మకూర్లో 8, గుండాల మండలంలో 9 ఎంపిటిసి స్థానాల చొప్పున, ఆయా మండలాల జెడ్పీటిసి స్థానాలకు పోలింగ్ జరుగనుంది. రెండో విడఎన్నికలను అక్టోబర్ 27న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ విద్యార్థులు విద్యాహక్కుల చట్టం, బాలల హక్కులు, బాల కార్మిక నిర్మూలన చట్టం, నిషేధిత మత్తుపదార్థాల వాడకం, వాటి వలన కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. వివిధ చట్టాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్ ప్రచారం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తగిన వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యులు ఆర్.



వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అలాయ్... బలాయ్

**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
హుజూర్‌నగర్ పట్టణం లో వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ లెజెండ్ల ఆధ్వర్యంలో బుధవారం వర్తకసంఘం భవనం లో అలాయ్ బలాయ్, పూర్వ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే కార్యక్రమంలో దాతలు కోదాడ లోని శనగపల్లి రాధాకృష్ణ అనాథ ఆశ్రమంలో ఒకరోజు అన్నదానం కోసం రూ 5 వేలు అందించారు. ఆర్యవైశ్య ప్రముఖులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి గురుమూర్తి, వంగవీటి లోకేష్,పైడిమర్రి సతీష్, రామ నరేష్, పూర్వ అధ్యక్షులు పెండ్యాల నాగరాజు, ఒరుగంటి నాగేశ్వరరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, అడ్డగిరి రవి పొట్టుమత్తు సోమలక్ష్మి వంకాయల పద్మావతి కాశం సుభాషిని, వాసవి క్లబ్ అధ్యక్షు డు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యద ర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్, కోశాధికారి కొండా లీల, రమేష్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షు డు పోలిశెట్టి లక్ష్మినరసింహారావు,పేరూరి అశోక్, వర్తక సంఘం అధ్యక్షుడు నీరుమల్ల అయ్యప్ప,దాస నాగేశ్వరావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, చిల్లంచర్ల గీతా ఆనంద్, బూరుగు శ్రీనివాసరావు సతీష్, దయాకర్, నాని గోపి


వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ల సన్మాన కార్యక్రమం

పురుషోత్తం, నరసింహారావు చల్లా నిత్యశ్రీ, సోమిశెట్టి స్రవంతి సురేష్, పద్మావతి ఈశ్వరమ్మ, వరలక్ష్మి, లక్ష్మి మనుష, అపర్ణ, భరణి, మోనిక, అరుణ, రాజేశ్వరి వెంకటలక్ష్మి, మణి, ఉమా కుమారి మాధవి నాగరూ పేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి

**హుజూర్‌నగర్ రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**





హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధి తో పాటు సూర్యాపేట జిల్లాలో సమాచార హక్కుచట్టాన్ని సక్రమంగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌టిఐ,సామాజిక కార్యకర్త ఎస్.కె మన్సూర్ అలీ కోరారు. రాష్ట్రంలో అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 12 వరకు నిర్వహిస్తున్న ఆర్టిఐ అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డిఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ఆర్డీవో శ్రీనివాసులకు వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం అమలు సక్రమంగా అమలు జరగటంలేదని ప్రభుత్వ అధికారులు పిఐఓలు మొదటి అప్పిలేట్ అధికారులు ఆర్టిఐ చట్ట నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ చట్టాన్ని అమలు చేయకుండా తూతూ మంత్రంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.సమాచార హక్కుచట్టం ప్రకారం సమాచారం ఇవ్వకుండా తీవ్ర కాలయాపన చేస్తున్నారని కొంతమంది దరఖాస్తులు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని అన్నారు.సమాచార హక్కుచట్టం సక్రమంగా అమలు జరగాలంటే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ అధికారులతో ఆర్టిఐ సామాజిక కార్యకర్తల తో సమీక్ష,అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఆగస్టు 15, జనవరి 26న వంటి ముఖ్య దినాల్లో ఆర్టిఐ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించి అవినీతి లేని పారదర్శకత పాలనకు కృషిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల ఉన్నతాధికారుల సమావేశాలలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పారదర్శకంగా సమాచార హక్కు చట్టం అమలు చేసేలా కృషి చేయాలని పేర్కొంటున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హుజూర్‌నగర్ డివిజన్లో ఆర్టిఐ చట్టం 2005 పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు జరిగేటట్లు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల తాసిల్దారులు,వివిధ శాఖల అధికారులు, ఆర్టిఐ, సామాజిక కార్యకర్తలు వీసం రాములు, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య తో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు డిజిటల్ బోధనలో ప్రావీణ్యం పొందాలి

ఎంఈఓ భూక్యా సైదా నాయక్

**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డిజిటల్ విద్యలో ప్రావీణ్యం పొంది విద్య అందించాల్సి ఉందని ఎంఈఓ భూక్యా సైదా నాయక్ అన్నారు. బుధవారం పట్టణం లోని శ్రీ గురుకులం పాఠశాలలో హుజూర్‌నగర్ డివిజన్ లోని గణిత, భౌతిక రసాయన సబ్జెక్టు ల ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ బోధనపై మూడురోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యలో సాంకేతిక ప్రగతి పెరగడం వల్ల ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన విషయం, సమాచారం కంప్యూటర్లు, లాప్‌టాప్, సెల్ ఫోన్ల లో వేగవంతంగా తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి, రిసోర్స్ పర్సన్లు షేక్ జాఫర్, సిఆర్పిలు సైదులు,బ్రహ్మం,డివిజన్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీల నామినేషన్ల స్వీకరణ కోసం నలుగురు ఆర్ ఓ ల నియామకం

**రాజాపేట,అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
రాజపేట మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాల కై నామినేషన్ల స్వీకరణ కోసం నలుగురు ఆర్వోలు, ఏ ఆర్ ఓ లను నియమించారు. బుధవారం మండల రిటర్నింగ్ అధికారి శాంత నిర్మల వివరాలు చెప్పారు. ఆర్వో చందా రమేష్, ఏ ఆర్ ఓ పరమేష్ లకు రాజపేట, రేణిగుంట, బేగంపేట ఎంపీటీసీ స్థానాల నామినేషన్ల స్వీకరణ,ఆర్వో ఏ. విజయ్ కుమార్, ఏ ఆర్ ఓ రాజులకు బొందుగుల, పారుపల్లి, నేమిల ఎంపీటీసీ స్థానాల దరఖాస్తులను స్వీకరిస్తారని,ఆర్వోపి. శ్రీనివాస్ ఏఆర్ఓ ఎం. శ్రీనివాస్ లు రఘునాథపురం, దూది వెంకటాపురం, చల్లూరు గ్రామాల దరఖాస్తులు తీసుకుంటారని, ఆర్వో వెంకటరమణ ఏఆర్ఓ సుబ్బరాజులు పాముకుంట, సింగారం ఎంపీటీసీ నామినేషన్ల దరఖాస్తులను తీసుకోనున్నట్లు వివరించారు. జెడ్పిటిసి నామినేషన్ల దరఖాస్తులను ఏడిఏ, మండల ఆర్వో శాంత నిర్మల తీసుకోనున్నట్లు చెప్పారు. 9, 10,11 తేదీలు నామినేషన్ల చివరి తేదీ కాగా, ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరిస్తారని వివరించారు. 12వ, తేదీ స్క్రూటిని 15వ, తేదీ ఉపసంహరణ అదే రోజు సాయంత్రం పోటీల్లో ఉండే అభ్యర్థుల జాబితా విడుదల 23వ, తేదీ పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని మండల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

**హుజూర్‌నగర్ టౌన్,అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు హుజూర్‌నగర్ పట్టణంలో సిఐటియు కార్మికవిభాగం ఆధ్వర్యం లో బుధవారం మున్సిపాలిటీ కార్మికుల సమావేశం సిఐటియు నాయకుడు దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీ కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు పట్టడం లేదన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ కార్మికులు సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమైందని విమర్శించారు.మున్సిపాలిటీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో కుమారి, సైదులు, వీరబాబు, సైదులు, దేవకర్ణ నరసింహారావు,సైదమ్మ. గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీసుదర్శన యాగ మహోత్సవం

**మేళ్ళచెర్వు, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలోబుధవారం అభిషేకములు శ్రీసుదర్శన యాగ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రీగోదాభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ప్రియానగర్ వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు అర్చనలు, అభిషేకములు,మంగళ హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు, వైభవంగాజరిగాయి. ఈకార్యక్రమాలలో సుదర్శనం,ప్రసాదచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టరే శేషు,స్వర్ణయాజి వెంకటనారాయణ,వామదేవశవాచార్యా,మారేపల్లి పవన్కుమారాచార్యులు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

**హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**



హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీ నగర్ కాలనీలో 8వ అంగన్వాడీ కేంద్రములో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యం లో పోషణ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు,పోషకాహారం లో భాగంగా చిరు ధాన్యాలు తీసుకోవడం పై అవగాహన కల్పించారు.బాలింతలు తప్ప నిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ శ్రీలిఖిత సూపర్వైజర్ సోమమ్మ ,అంగన్వాడి టీచర్ షహజాది బేగం, ఏఎన్ఎం లలిత, ఆయమ్మ పద్మ, ఆశా వర్కర్లు ,గర్భిణీలు, బాలింతలు పిల్లలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.